# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 234 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 14 అక్టోబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 234 14-10-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## దీపావళికి 12,000 ప్రత్యేక రైళ్లు

### దీపావళి, ఛఠ్ పూజ కోసం ప్రత్యేక రైళ్లు

న్యూఢిల్లీ అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



పండగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వే కీలక ప్రకటన చేసింది. దీపావళి, ఛఠ్ పూజ పండగల కోసం దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 12,000కు పైగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి

- తరువాయి 2లో..

## సీఆర్డీఏ భవనం ప్రారంభం...

- ప్రతి ఫ్లోరును పరిశీలించిన సీఎం చంద్రబాబు
- రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- పనుల పూర్తికి నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అధికారులకు ఆదేశం
- వర్షాలు తగ్గాక పనులు పరుగులు పెట్టించాలని స్పష్టమైన సూచన
- నిధుల కొరత లేదని, ఆర్థిక శాఖతో మాట్లాడతానని హామీ
- సీఆర్డీఏ నూతన భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి
- సమీక్షలో మంత్రులు పెమ్మసాని, నారాయణ, పలువురు ఎమ్మెల్యేలు





అమరావతి అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి పనికి నిర్దిష్ట గడువు నిర్దేశించుకుని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిధుల గురించి ఆందోళన అవసరం లేదని, ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో సీఆర్డీఏ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన రాజధాని నిర్మాణ

- తరువాయి 2లో..



## రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభం

- రైతుల ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం వచ్చేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం
- రైతు సమస్యల పరిష్కార బాధ్యతను పెమ్మసాని, నారాయణ, శ్రావణ్ కుమార్‌లకు అప్పజెప్పిన ముఖ్యమంత్రి



అమరావతి అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జీ7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం ఉదయం 9.55 గంటలకు సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ-స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ

- తరువాయి 2లో..

## పెట్టుబడుల ఆకర్షణ-ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా

## విశాఖ సదస్సు

- సీఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహకాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహణ
- సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలకు లోకేష్ ఆహ్వానం
- ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని సీఎం నిర్ణయం



అమరావతి అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకట్టుకోవడం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుకోవడంతో పాటు సరికొత్త ఆలోచనలకు సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదిక కావాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు.

- తరువాయి 2లో..

## కర్నూలు, విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలకు

## రావాలని మోడీకి చంద్రబాబు విజ్ఞప్తి

- ప్రధాని మోదీతో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్
- ఢిల్లీలో ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశం
- నవంబర్‌లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు
- కర్నూలులో త్వరలో నిర్వహించే 'సూపర్ జీఎస్టీ' ఈవెంట్‌కు ఆహ్వానం
- 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తిచేసుకున్న ప్రధానికి ప్రత్యేక అభినందనలు
- ప్రజలకు మేలు చేసే జీఎస్టీ సంస్కరణలను ప్రశంసించిన సీఎం



అమరావతి అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరగనున్న రెండు కీలక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆయన ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. ఈ భేటీ అనంతరం, తన పర్యటన వివరాలను చంద్రబాబు ట్వీట్

- తరువాయి 2లో..



## విజయవాడలో రోడ్ సేఫ్టీపై హెూం మంత్రి అనిత సమీక్ష



విజయవాడ అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ ఏడీజీ కృపానంద త్రిపాఠి (ఐపిఎస్), డీఐజీ విజయరావు (ఐపిఎస్), మల్లికా గార్గ్ (ఐపిఎస్ %-% టెక్నికల్ సర్వీసెస్)తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న ట్రాఫిక్ చలానా సిస్టమ్, సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ మరియు నిర్వహణ కోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) వినియోగంపై హెూం మంత్రి అధికారులకు పలు సూచినలు చేశారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి, ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

## నాలుగు రాష్ట్రాల్లో ..

## ఉప ఎన్నికల నగారా..

### షెడ్యూల్ విడుదల

- రాజస్థాన్, పంజాబ్, ఒడిశా, జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు
- నవంబర్ 11న పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు
- ఎమ్మెల్యేల మృతి, అనర్హతతో ఖాళీ అయిన స్థానాలు
- వివరాలతో నోటిఫికేషన్ విడుదల చేసిన భారత ఎన్నికల సంఘం




దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికల నగారా మోగింది. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సోమవారం ఈ మేరకు నోటిఫికేషన్లను విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్, పంజాబ్, ఒడిశా రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి, జమ్మూకశ్మీర్‌లో రెండు స్థానాలకు ఈ ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లోని అంటా (193) నియోజకవర్గ ఎమ్మెల్యే కన్వర్ లాల్ మీనాపై 20 ఏళ్ల నాటి క్రిమినల్ కేసులో కోర్టు తీర్పు కారణంగా అనర్హత వేటు పడింది. ఈ ఏడాది మే 23న స్పీకర్ వాసుదేవ్ దేవనాని ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. ఇక్కడ అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇక, ఒడిశాలోని నువాపడ (71) బీజేడీ ఎమ్మెల్యే రాజేంద్ర ధోలాకియా, పంజాబ్‌లోని తర్న్ తారన్ (21) ఆప్ ఎమ్మెల్యే కశ్మీర్ సింగ్ సోహల్ మరణించడంతో ఆ స్థానాలకు ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. రాజేంద్ర ధోలాకియా సెప్టెంబర్ 8న చెన్నైలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ రెండు రాష్ట్రాల్లో నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 20, 21 తేదీల్లో మొదలవుతుంది. వీటితో పాటు జమ్మూకశ్మీర్‌లోని నాగ్రోటా (77), బుద్గాం (27) అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీఐ ప్రకటించింది. అన్ని నియోజకవర్గాల్లోనూ నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలను అక్టోబర్ చివరి వారం నాటికి పూర్తి చేసి, నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈసీఐ ప్రకటనతో ఈ ఐదు నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది.

## 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన

## పర్యాటక గమ్యస్థానాలలో

## ఏపీని నిలుపుతాం

- పర్యాకట శాఖ మంత్రి కందుల దుర్గేష్
- అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన
- కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో ఏపీ ప్రతిపాదనలు సమర్పణ..పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను మంత్రి దుర్గేష్ ప్రజెంటేషన్
- దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉదయ్ పూర్ లో రెండు రోజుల పాటు జరుగనున్న సమావేశాలు
- మంత్రి దుర్గేష్ తో పాటు ఉదయ్ పూర్ వెళ్లనున్న పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట

అమరావతి అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొననున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50

- తరువాయి 2లో..



## అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను ప్రారంభించిన హోంమంత్రి అనిత

- క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది
- పోలీసుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే పోటీలు
- పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందిలి..లిహెూం మంత్రి అనిత





అమరావతి అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈరోజు (సోమవారం) ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ..ఐదు రోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్ బుక్ సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.

తెలుగురాష్ట్రం
దినపత్రిక

# సంపాదకీయం

## బీహార్ బరి.. ఎవరిదో మరి

బీహార్‌లోని అధికార, విపక్ష పార్టీలు శాసనసభ ఎన్నికల కోసం సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే బహిరంగ సభలు, ఎన్నికల ర్యాలీలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే ఈశాన్య బీహార్‌లోని కీలక ప్రాంతమైన సీమాంచల్‌పై అన్ని పార్టీలు, కూటములు దృష్టి సారించాయి. ఈ ప్రాంతం లో ఉన్న 24 సీట్లలో మెజారిటీ స్థానాల్లో గెలిచేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి. అయితే ఈసారి సీమాంచల్ ప్రాంతంలో ఏయే పార్టీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది? ఏ పార్టీ అధిక సీట్లలో పాగా వేస్తుంది? కూటముల విజయ అవకాలేంటి? చూద్దాం. బీహార్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. నవంబర్ 11న బీహార్ అసెంబ్లీ పోలింగ్ రెండవ దశతోపాటు ఈ ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు సిఇసి జ్ఞానేష్ కుమార్ తెలిపారు. ఏడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, రాజస్థాన్, జార?ండ్, తెలంగాణ, పంజాబ్, మిజోరం, ఒడిశా రాష్ట్రాల్లో ఖాళీ అయిన 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరుగనున్నాయి. జమ్మూకశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా రెండో స్థానంలో పోటీ చేసి గెలిచిన తర్వాత రాజీనామా చేసిన బుద్గామ్, ఎంఎల్ఎ దేవేందర్ సింగ్ రాణా మరణంతో ఖాళీ అయిన నగ్రోటా స్థానాలకు బై ఎలక్షన్స్ జరుగనున్నాయి. మరోవైపు రాజస్థాన్‌లోని అంటా ఎంఎల్ఎ కన్వర్‌లాల్ మీనా దోషిగా తేలి అనర్హత వేటుపడటంతో ఆ స్థానం ఖాళీ అయింది. జార?ండ్‌లోని ఘట్సిలా నియోజకవర్గం ఎంఎల్ఎ రాందాస్ సోరెన్, తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎంఎల్ఎ మాగంటి గోపినాథ్, పంజాబ్‌లోని తర్న్ తరణ్ ఎంఎల్ఎ కశ్మీర్ సింగ్ సోహల్, మిజోరాంలోని డంపా నియోజకవర్గం ఎంఎల్ఎ లాల్రింట్లుంగా సైలా, ఒడిశాలోని నువాపాడ ఎంఎల్ఎ రాజేంద్ర ధోలాకియా మరణించిన నేపథ్యంలో ఆయా స్థానాలు ఖాళీ అయ్యాయి. దీంతో ఈ 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల కోసం ఇసి షెడ్యూల్ జారీ చేసింది. సీమాంచల్ ప్రాంతంలో 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్‌డిఎ అధిక సీట్లను గెలుచుకుంది. 12 స్థానాల్లో కాషాయ కూటమి జయకేతనం ఎగురవేసింది. ఇది న్యాయ వ్యవస్థకే అప్రతిష్ఠ కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ ఏడు సీట్లకు పరిమితమైంది. అసదుద్దీన్ నేతృత్వంలో ఎఐఎంఐఎం అనుహ్యాంగా ఐదు స్థానాల్లో పాగా వేసింది. గత ఎన్నికల్లో సీమాంచల్లో త్రిముఖ పోరు నెలకొంది. ఈసారి జరగబోయే ఎన్నికల్లోనూ ఎక్కువ సీట్లను కొల్లగొట్టాలని ఎన్‌డిఎ, మహాఘట్ బంధన్, ఎఐఎంఐఎం వ్యూహాలు రచిస్తున్నాయి.అందుకోసం సన్నద్ధమవుతున్నాయి. అలాగే బీహార్ రాజకీయాల్లోకి కొత్తగా ప్రవేశించిన ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలో జన్ సురాజ్ పార్టీ కూడా సీమాంచల్లో మెరుగైన సీట్లను సాధించేందుకు ప్రణాళికలో వేస్తోంది. ఈ క్రమంలో సీమాంచల్ ప్రాంతంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ నెలకొంది. 2023 కుల ఆధారిత సర్వే ప్రకారం బీహార్ మొత్తం జనాభా 13.07 కోట్లు. అందులో ముస్లింలు 17.7% ఉన్నారు. సీమాంచల్ జిల్లాల్లో ముస్లిం జనాభా కాస్త ఎక్కువే. %ూశ్రీంశీ =ఘుం% - పారదర్శకతే ఇసికి శ్రీరామరక్ష పూర్నియాలో 40%, అరారియాలో 43%, కతిహార్‌లో 45%, కిషన్ గంజ్‌లో 68% మంది ముస్లింలు ఉన్నారు. యాదవులు, ఇబిసిలు కూడా ఈ ప్రాంతంలో గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. సీమాంచల్ జిల్లాలు రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అత్యంత పేదల జిల్లాల్లో ఒకటిగా ఉన్నాయి. 2019-21లో నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, ఈ నాలుగు జిల్లాల్లోని జనాభాలో 44- 52 శాతం మంది పేదరికంతో బాధపడుతున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ అధికార పార్టీ ఓడిపోతే కేంద్రంలో బిజెపికి పెద్ద దెబ్బే అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే కూలిపోయే పరిస్థితి ఏర్పడవచ్చని అంటున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్‌కు పరీక్షే. కొంచెం అటూ ఇటూ అయితే ప్రధాని పదవి నుంచి మోడీ పక్కకే. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు గెలవడం జెడియు కంటే కేంద్రంలో బిజెపికి చాలా ముఖ్యం. 243 నియోజకవర్గాలు ఉన్న బీహార్ రాష్ట్రంలో రాజకీయాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయనున్నాయి. కేంద్రంలో బిజెపి నిలబడాలంటే మెయిన్ పిల్లర్ బీహార్‌లో నితీశ్ కుమార్ (జెడియు). 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లో జెడియు 12 సీట్లు గెలిచింది. ఎన్‌డిఎ కూటమిలో బీహార్ నుంచి జెడియు నితీశ్ కుమార్, జనశక్తి పార్టీ చిరాగ్ పాశ్వాన్‌లు భాగం. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ జెడియు పార్టీకి బిజెపితో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటుకు కావలసిన సీట్లు రాకపోతే నితీశ్ కుమార్ కూటమి వీడే అవకాశం ఉంది. గతంలో ముఖ్యమంత్రి పదవి కోసం నితీశ్ కుమార్ కూటమినే మార్చేశారు. ప్రాంతీయ పార్టీలు లేదా ఇండియా కూటమితో కలిసే ఛాన్స్ కూడా ఉంది. అలా జరిగితే కేంద్రంలో ఎంపిల మద్దతు కూడా బిజెపి నుంచి కాంగ్రెస్ సారథ్యంలోని షిఫ్ట్ అవుతుంది. బీహార్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం నితీశ్ కుమార్ కంటే బిజెపి పార్టీకే చాలా ముఖ్యం. బిజెపి ఎంఎల్ఎ అభ్యర్థులు ఎక్కువ మంది గెలిచినా ముఖ్యమంత్రిగా మాత్రం నితీశ్ కుమారే అయ్యే ఛాన్స్ ఎక్కువగా ఉన్నాయని నిపుణులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ బీహార్ అసెంబ్లీ ఎన్నికలు 2025లో ఎన్‌డిఎ కూటమి సత్తా చాటుకుంటే నితీశ్ కుమార్ కూటమి మారే అవకాశం ఉంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో చిరాగ్ పాశ్వాన్, నితీశ్ కుమార్ పార్టీలు కలిసి పని చేసినా అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సరికి వారి మధ్య సయోధ్య కుదరడం లేదు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులను పోటీకి నిలబెడతామని ప్రకటించింది. 11మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితా ఇప్పటికే విడుదల చేసింది. అయితే బీహార్‌లో పాతుకుపోయిన కుల రాజకీయాలు, స్థానిక పార్టీల బలమైన ఓటు బ్యాంకుల ముందు ఆప్ నిలబడుతుందా? అనవసరంగా సమయాన్ని వృథా చేస్తోందని పలువురు వాదిస్తున్నారు. కానీ ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అర్థం చేసుకోవడం అంత సులభం కాదు. ఆయన ప్రతి కదలిక బహుముఖ ప్రజ్ఞతో కూడుకున్నది. జులైలో కేజ్రీవాల్ తన పార్టీ బీహార్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందని, ఇండియా బ్లాక్‌తో పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగానే ఆయన వ్యూహాత్మక ప్రణాళికతో బరిలోకి దిగుతున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ, పంజాబ్‌లలో తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేశారు. అదే ఊపులో దేశానికి కొత్త రాజకీయ భవిష్యత్తును తీసుకువస్తానని హామీ ఇచ్చారు. కానీ అనూహ్యంగా గత ఎన్నికల్లో ఢిల్లీలో ఓటమి పాలయ్యారు. పంజాబ్‌లో మాత్రం ఆయన ప్రజాదరణ చెక్కుచెదరకుండా ఉంది. గోవా, గుజరాత్‌లలో కూడా పార్టీ నెమ్మదిగా ఊపందుకుంది. అయితే ఇప్పుడు బీహార్‌లోనూ రంగంలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. ఈ ఎన్నికలను తేలికగా తీసుకోమని, తమ సత్తా చాటుతామని కేజ్రీవాల్ ప్రకటించడం బీహార్ రాజకీయాలను హీటెక్కించింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో ఆప్ సంస్థాగతంగా బలహీనంగా ఉంది. కానీ పాట్నా, ముజఫర్‌పూర్, బెగుసరాయ్ వంటి ప్రాంతాల్లో ఆప్ 2-4% ఓట్లను సాధించే అవకాశం ఉందని పలు సర్వేలు అంచనా వేస్తున్నాయి.

## సీఆర్డీఏ భవనం ప్రారంభం...

















పనులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అంతకుముందు, సీఆర్డీఏ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి, ప్రతి అంతస్తునూ స్వయంగా పరిశీలించారు. ఏయే విభాగాలను ఎక్కడ ఏర్పాటు చేశారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో చర్చించారు. నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రస్తుతం వర్షాల వల్ల పనులకు కొంత ఆటంకం కలిగినా, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు పరుగులు పెట్టాలి. అవసరమైతే అదనపు వర్క్ ఫోర్స్, మిషనరీని రంగంలోకి దించండి. ఆర్థికపరమైన ఇబ్బందులు ఏవీ లేవు. ఈ విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆర్థిక శాఖకు కూడా స్పష్టమైన ఆదేశాలు ఇస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాస్ తో పాటు పురపాలక శాఖ, సీఆర్డీఏ ఉన్నతాధికారులు

## రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభం

బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**రాజధాని పోరాటంలో జోలె పట్టాను**

"రాజధాని కోసం అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. రైతుల ఉద్యమానికి మద్దతుగా నేను కూడా జోలె పట్టాను...ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరిచిపోవద్దు... రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి.. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్-1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. రాజధాని ఎడారి అన్నారు... వేశ్యల రాజధాని అన్నారు. ఎంతో అపహాస్యం చేశారు. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా... రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడదంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరం. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రార%శీ%భం కావాలి. అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చీల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం. రాజధాని అభివృద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. అమరావతి రైతులను మరిచేదే లేదు. త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందాం." అని సీఎం చెప్పారు.

**రాజధాని రైతుల సమస్యల పరిష్కార బాధ్యత ఆ ముగ్గురిదే**

"రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. అప్పటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలేమైనా ఉంటే నేను బాధ్యత తీసుకుంటాను. హైటెక్ సిటీ నిర్మాణం మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ.లక్ష ఉండేది...ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం... విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలి. ఒకసారి జరిగిన తప్పుకు రైతులతో పాటు రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. పవన్ కళ్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నాం. విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి అవుతోంది. దేశానికి వచ్చిన అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది. నా ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమే... వారి భవిష్యత్ కోసమే' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పెట్టుబడుల ఆకర్షణ-ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా విశాఖ సదస్సు

ఆంధ్రప్రదేశ్‌ను భారత ఆర్థిక, సాంకేతిక ప్రగతిలో అగ్రగామిగా ప్రతిష్ఠించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ సన్నాహకాలపై సచివాలయంలో సోమవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఐఐ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు సీఎం తెలిపారు. అలాగే వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, లీడింగ్-గ్లోబల్ సీఈవోలను ఆహ్వానించాలని నిర్దేశించారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, పాలసీ థింకర్లు, అకడమిక్స్‌కు సదస్సులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్లోబల్ టెక్ ట్రాన్స్‌ఫర్మేషన్, గ్లోబల్ ట్రస్ట్ పెంచుకోవడం, గ్లోబల్ ట్రేడ్‌లో దేశం వాటా పెరగడం సదస్సు లక్ష్యంగా ఉండాలని సూచించారు. అతిథులకు అన్ని సౌకర్యాలతో ఆతిథ్యం ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని, విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని చెప్పారు.

**రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి**

'గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అలాగే గూగుల్ వంటి అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి. రాష్ట్రం త్వరలోనే కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారనుంది. సదస్సులో ఈ అంశాలు, రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి. సదస్సు ఏర్పాట్లకు సమయం తక్కువ ఉన్నందున... వేగంగా పనులు పూర్తి చేయాలి. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**విశాఖలో 4వ సారి సీఐఐ సదస్సు**

సీఐఐ భాగస్వామ్య సదస్సు నవ్యాంధ్రప్రదేశ్‌లో నిర్వహించడం ఇది 4వ సారి. గతంలో 2016, 2017, 2018లో మూడు సార్లు విశాఖలోనే నిర్వహించారు. ఇప్పుడు విశాఖనే సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి సీఐఐ సదస్సు 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్-నావిగేటింగ్ ది జియోఎకనామిక్ ఆర్డర్' థీమ్‌తో మొత్తం 13 సెషన్లుగా జరగనుంది. 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది దేశ, విదేశీ సీఈవోలు, 40 దేశాల నుంచి ప్రతినిధులు, అలాగే 13మంది కేంద్ర మంత్రులు ఈ సదస్సుకు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. జీ20 దేశాలు, మిడిల్ ఈస్ట్, యూరప్, ఆసియా, పశ్చిమాసియా తదితర ప్రాంతాల నుంచి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది.

**ఇవీ సెషన్లు**

ట్రేడ్, జియోఎకనామిక్ ఫ్రేమ్ వర్క్, టెక్నాజజీ-ఇన్నోవేషన్, డిఫెన్స్, ఏరోస్పేస్, హెల్త్ కేర్, బయోటెక్నాలజీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్-సప్లయ్ చైన్, సస్టైయినబిలిటీ-క్లీన్ ఎనర్జీ, లెవరేజింగ్ టెక్నాలజీ అంశాలపై సెషన్లు జరుగుతాయి. అయితే ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసేందుకు ఇప్పటికే పలుదేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను మంత్రి లోకేష్ ఆహ్వానించడంతో రోడ్‌షోలు నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేష్, నారాయణ, ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు.

## కర్నూలు, విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలకు రావాలని మోడీకి చంద్రబాబు విజ్ఞప్తి

చేసి వెల్లడించారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025కు అధ్యక్షత వహించాలని ప్రధాని మోదీని కోరినట్లు చంద్రబాబు తెలిపారు. దీంతో పాటు, త్వరలోనే కర్నూలులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించనున్న కార్యక్రమానికి కూడా రావాలని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తీసుకొచ్చిన నూతన తరం జీఎస్టీ సంస్కరణలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను వేడుకగా జరిపేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అంతకుముందు, ప్రభుత్వ అధినేతగా 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని చేరుకున్నందుకు ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రజలే కేంద్రంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల విషయంలో ప్రధాని నాయకత్వాన్ని అభినందించినట్లు ఆయన చెప్పారు.

## ఏపీని నిలుపుతాం

పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా జాతీయ మిషన్ క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంబిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించనున్నారు. అంతేకాదు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో 'ఛాలెంజ్ మోడ్' లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనుంది. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఇప్పటికే దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని, రెండు రోజుల ఉదయ్ పూర్ సమావేశం అనంతరం కేంద్రం ఆమోదంతో మరో రెండు, మూడు పర్యాటక ప్రాజెక్టులు ఏపీకి వచ్చే అవకాశం ఉందని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో పాటు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

## దీపావళికి 12,000 ప్రత్యేక రైళ్లు

### దీపావళి, ఛఠ్ పూజ కోసం ప్రత్యేక రైళ్లు

అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సోమవారం గుజరాత్‌లోని వల్సాడ్‌లో జరిగిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) రైజింగ్ డే పరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. "గడిచిన 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా దాదాపు 35,000 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాకులు వేశాం. సుమారు 60,000 కిలోమీటర్ల మేర, అంటే 99 శాతం నెట్‌వర్క్‌ను విద్యుదీకరించాం. ప్రస్తుతం 150 వందే భారత్, 30 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సేవలు అందిస్తున్నాయి" అని ఆయన వివరించారు. రైల్వే స్టేషన్ల ఆధునికీకరణపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వైష్ణవ్ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 1,300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 110 స్టేషన్లను ప్రారంభించామని, మిగిలిన పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, దేశీయంగా అభివృద్ధి చేసిన 'కవచ్' ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఏటీపీ) వ్యవస్థను ఢిల్లీ-హౌరా, ఢిల్లీ-ముంబై వంటి ప్రధాన మార్గాల్లో వేగంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 1,200 లోకోమోటివ్‌లలో ఈ వ్యవస్థను అమర్చినట్లు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి ఏటా 7,000 కొత్త కోచ్‌లను తయారు చేస్తున్నామని, ఇందులో భాగంగా 3,500 జనరల్ కోచ్‌లను అదనంగా చేర్చామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 41 మంది ఆర్‌పీఎఫ్ సిబ్బందిని రాష్ట్రపతి పతకాలు, జీవన్ రక్షా పతకాలతో అశ్విని వైష్ణవ్ సత్కరించారు. ఆర్‌పీఎఫ్ సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావాన్ని ఆయన కొనియాడారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు కొనుగోలు శక్తి

## -అమలాపురంలో ఎమ్మెల్యే ఆనందరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ




**అమలాపురం, అక్టోబర్ 13:(తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఆర్థికంగా కొత్త దశలోకి అడుగుపెట్టిందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు తెలిపారు. ఇది కేవలం పన్ను సంస్కరణ కాదు దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపును ఇచ్చే మార్పు అని ఆయన అభివర్ణించారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా అమలాపురం ఎస్.కె.బి.ఆర్ కళాశాల నుండి బస్టాండ్ వరకు సోమవారం జరిగిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే ఆనందరావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందరావు గారు మాట్లాడుతూ.. చిన్న వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి ప్రజలకు, గృహిణీలకు ప్రధాని మోదీ తీసుకొచ్చిన ఈ నిర్ణయం సుస్థిర అభివృద్ధికి దారి తీస్తుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనం ప్రజలకు వివరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలకు పిలుపునిచ్చారని, అందులో భాగంగానే ఈ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జీఎస్టీ 2.0 గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 16వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ గారు కర్నూలు వస్తున్నారని, ఆరోజు కర్నూలులో జరిగే భారీ ర్యాలీలో ప్రధాని మోది గారు , సీఎం చంద్రబాబు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కూడా పాల్గొంటారని ఎమ్మెల్యే ఆనందరావు గారు చెప్పారు. జీఎస్టీ 2.0తో వాహనాలు, వ్యవసాయ పరికరాలు, విద్య, వైద్య రంగాలు మరింత సులభంగా మారాయని చెప్పారు. నిత్యావసర వస్తువులపై పన్ను తగ్గింపుతో ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి ఏటా రూ.15 వేల నుంచి రూ.40 వేలు ఆదా అవుతుందన్నారు. అలాగే రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల ఆదాయం రాబోతుందని, దేశం మొత్తానికి రూ.2.5 లక్షల కోట్ల వరకు ఆదా అవుతుందని ఎమ్మెల్యే ఆనందరావు గారు చెప్పారు. జీఎస్టీ సంస్కరణలు ప్రజల జీవితాలను మార్చే ఆర్థిక విప్లవానికి నాంది అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరు సత్తిబాబు రాజు, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, కౌన్సిలర్లు ఏడిది శ్రీను, ఆదిబాబు, బోనం సత్తిబాబు, పళ్లచోళ్ల పద్మనాభం, అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కంచిపల్లి అబ్బులు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## కడలి పృధ్వి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల





**అల్లవరం, అక్టోబర్ 13:(తెలుగురాష్ట్రం ప్రతినిధి)** అల్లవరం మండలం గోడి గ్రామంలో టిడిపి యువ నాయకులు కడలి పృద్వి జన్మదిన వేడుకలలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు గారు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు గారు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు గారు, తాడి నరసింహారావు గారు, మాజీ కౌన్సిలర్ దున్నలా దుర్గా గారు, జనసేన నాయకులు గుర్రం కృష్ణ(GK) గారు, పిండి రాజా గారు, దొంగ శ్రీను, రొక్కల నాగేశ్వరరావు గారు మరియు పాల్గొన్నారు

# జోరు వానలో నీట మునిగిన పల్లపు ప్రాంతాలను పరిశీలించిన జిలా కలెక్టర్..

- **గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా భీమవరం పట్టణంలో పల్లపు ప్రాంతాల ముంపు..**
- **యుద్ధ ప్రాతిపదిన మున్సిపల్ సిబ్బంది డ్రైయిన్ లలో చెత్తా, చెదారం, అడ్డంకులను తొలగించి నీటి తొలగింపుకు చర్యలు చేపట్టాలి...**
- **భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలకు ప్రణాళికలను రూపొందించాలి...**
- **జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**




సోమవారం ఉదయం జోరు వానలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సుమారు రెండు గంటల పాటు భీమవరం పట్టణంలోని రజకుల కాలనీ, హౌసింగ్ బోర్డ్, ఇందిరమ్మ నగర్, మెంటేవారి తోట, పిపి రోడ్డు ప్రదేశాలలో భారీ వర్షాలకు నీరు చేరిన లోతట్టు ప్రాంతాలలో కలియతిరిగి పరిశీలించి మున్సిపల్ అధికారులకు అత్యవసర ఆదేశాలను జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలకు ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన నీరు చేరిన ప్రాంతాల్లోని డ్రైయిన్ లలో చెత్తా,చెదారం, అడ్డంకులను తొలగించడంతోపాటు రోడ్డుకు ఇరువైపులా మెరక ప్రాంతాలను చదువు చేయాలని ఆదేశించారు. ప్రోక్లైన్లను ఏర్పాటు చేసి నిలిచి ఉన్న వర్షం నీటిని తొలగిపోయేందుకు మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నీరు తొలగినచోట చెత్త చెదారం, బురద మట్టిని వెంటనే తొలగించడంతోపాటు, బ్లీచింగ్ చల్లించాలని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని, జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణంలో ఇటువంటి పరిస్థితి ఎదురు కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ ఉద్యోగుల పైన ఉందని, సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాగునీటిని కూడా క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. పి పి రోడ్ లోని రిలయన్స్ పెట్రోల్ బంకు, గోడౌన్ ల మధ్య ఎన్ హెచ్ రోడ్డుకు ఇరువైపులా నీరు నిలవడంతో కొత్తగా వేసిన రోడ్డు కూడా పాడవడంపై పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రోడ్లు వేస్తే సరిపోదని, నీళ్లు నిలిచిపోతే రోడ్లు ఉంటాయా అని ప్రశ్నించారు. రోజు వందలాదిమంది ఇదే రోడ్లపై వెళ్తూ ఉంటారని, వర్షాల కారణంగా నీరు నిలవడంతో రోడ్డు దెబ్బతింటే ప్రజలు జిల్లా యంత్రాంగాన్ని నిందించడం జరుగుతుందని, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు అలసత్వంగా ఉంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ త్రినాథరావు, ఎంహెచ్ఓ సోమశేఖర్, డి ఈ లు, ఏఈలు, హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని ప్రముఖులు తదితరులు ఉన్నారు.



# పీఎం ఆదర్శ్ గ్రామ యోజన, ఆది కర్మయోగి అభియాన్ రెండవ దశలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలను వెంటనే పూర్తిచేయాలి

## అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష



**ఏలూరు, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన లో ఆయా గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలపై గ్రామ అభివృద్ధి ప్రణాళికలను వెంటనే రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి సోమవారం పీఎం ఆదర్శ్ గ్రామ యోజన, ఆది కర్మయోగి అభియాన్ రెండవ దశ గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి ప్రతిపాదనల రూపకల్పన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా రెండవ దశలో ఎంపిక చేసిన 31 గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలకల్పనపై విజన్ యాక్షన్ ప్లాన్ లు పూర్తిచేసి గ్రామ సభలు నిర్వహించి ఆమోదానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఐటిడిఏ పి ఓ రాములు నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జిల్లాలో

# ధాన్యం సేకరణ లక్ష్యం మేరకు సాధించాలి

## జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ



**ఏలూరు, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ లక్ష్యాలను సాధించేందుకు పటిష్టమైన ప్రణాళికతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం ఖరీఫ్ లో ధాన్యం సేకరణ లక్ష్యాలు, ప్రణాళికలపై అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతుల నుండి 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించామని, ఈ ఒక్క రైతుకీ ఎటువంటి సమస్య రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు తరచూ వచ్చే గోనెసంచులు, రవాణా, హమాలీ చార్జీలు, తేమశాతం, తదితర సమస్యలు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటిపై ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యం సేకరణలో రైతులు, మిల్లర్లు, రవాణా పరమైన ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, డిఎస్ఓ విలియమ్స్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు శివరామమూర్తి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ కె. హబీబ్ బాషా, డిసిఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ ఫలాలు ప్రజలకు మరింత చేరువ కావాలి

**సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించాలి**

**పండుగ వాతావరణంలో హేలాపురి ఉత్సవాలు...గ్రాండ్ షాపింగ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ**

**ఏలూరు, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ఏలూరు, అక్టోబర్, 13 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగినప్పుడే సదరు కార్యక్రమం ఉద్దేశ్యం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక గిరిజన భవన్ లో సోమవారం సాయంత్రం పండుగ వాతావరణంలో జరిగిన హేలాపురి ఉత్సవాలు...గ్రాండ్ షాపింగ్ ఫెస్టివల్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ ఫలాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించాలన్నారు. హేలాపురి ఉత్సవాలు...షాపింగ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ముందుగా సర్. సి.ఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, సోమవారం వచ్చిన భారీ వర్షాల కారణంగా తాత్కాలికంగా గిరిజన భవన్ లో నిర్వహిస్తున్నామని, వాతావరణంలో మార్పు వచ్చిన తరవాత తిరిగి సర్. సి.ఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పై గత మూడు వారాలుగా జిల్లాలో అన్ని శాఖలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. షాపింగ్ ఉత్సవంలో పెద్ద ఎత్తున స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ప్రజలకు అవసరమైన వస్తువుల స్టాల్స్ ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రజలను మరింత ఉత్సాహపరిచేందుకు హేలాపురి ఉత్సవం సమయంలో అధిక మొత్తంలో షాపింగ్ చేసిన వారి పేర్లను ఉత్సవం చివరి రోజున డ్రా తీసి ముగ్గురికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ తాము కొనుగోలు చేసిన ప్రతీ వస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం 8వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల కొనుగోలు శక్తిని మరింత పెంచేలా జీఎస్టీ రేట్లను తగ్గించిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ఏలూరు జిల్లా ప్రజలలో పూర్తిస్థాయిలో అవగాహన కలిగిందన్నారు. తాను ఈ కార్యక్రమ ప్రాంగణంలో కొంతమంది ప్రజలను జీఎస్టీ సంస్కరణలపై అడిగానని, వారు చక్కగా జవాబు చెప్పారన్నారు. కార్యక్రమంలో వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం, ఏలూరు నగరపాలక కమీషనర్ ఏ . భానుప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ జి. నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.





## "భీమవరం అక్టోబర్ 14 నుండి సూపర్ జిఎస్టి బెన్పిట్ బజార్" .జాయింట్ కలెక్టర్ టీ. రాహుల్ కుమార్ రెడ్డి.



**భీమవరం అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 14న జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో నిర్వహించవలసిన ప్రత్యేక కార్యక్రమాలు, "భీమవరం సూపర్ జీఎస్టీ బెన్ఫిట్ బజార్ " నిర్వహణ ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్ చాంబర్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆర్డీవోలు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం నియోజకవర్గాల స్థాయిలో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, టెక్స్టైల్స్, స్టేషనరీ ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేసి జీఎస్టీ సంస్కరణల ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలపై ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి విజయవంతం చేయాలన్నారు. అలాగే రేపు అక్టోబర్ 14 నుండి 19 వరకు భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ నందు సూపర్ జీఎస్టీ బెన్ఫిట్ బజార్ ఎగ్జిబిషన్ కం సేల్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు. ఈ ఎగ్జిబిషన్లో ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్, ఆటోమొబైల్స్, ద్విచక్ర వాహనాలు, టెక్స్టైల్స్, హ్యాండ్లూమ్స్, జ్యువలరీ, లేసు ఉత్పత్తులు, గృహోపకరణాలు, మెడిసిన్స్, సోలార్ ఉత్పత్తులు, ఇన్సూరెన్స్, ఫుడ్ ఐటమ్స్ వంటి 25 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు ఎంత మేరకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందో తెలిసేలా రేట్లను ప్రదర్శించాలన్నారు. ఈ స్టాల్స్ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక డిస్కౌంట్లు లభించేలా చూడాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక డిస్కౌంట్ ల ద్వారా అమ్మకాలు పెరుగుతాయి అన్నారు. దీపావళికి ముందు ఈ ఉత్సవం నిర్వహించడం ద్వారా పన్ను సంస్కరణలపై ప్రజలకు మరింత అవగాహన కలుగుతుందన్నారు. వినియోగదారులకు పండుగ సీజన్ డిస్కౌంట్లు, కాంబో ఆఫర్లు, బోనాంజాలు కూపన్లు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సాయంత్రం సాంస్కృతిక, వినోదం కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే పిల్లల ప్లే జోన్, ఫుడ్ కోర్టులు ఏర్పాటు కూడా ఉంటుందన్నారు. భీమవరం సూపర్ జీఎస్టీ బెన్ఫిట్ బజార్ ను అన్ని శాఖల అధికారులు, వ్యాపార ప్రతినిధులు, వినియోగదారులు విజయవంతానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. జీఎస్టీ బెనిఫిట్ బజార్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు, త్రాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని సంబంధించిన శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## జీఎస్టీపై పట్టణంలో అవగాహన ర్యాలీ



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం విలేకరి):** ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ధరలపై ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు సీటీవో, లేబర్ ఆఫీస్, మండల పరిషత్ కార్యాలయ అధికారులు సోమవారం తాడేపల్లిగూడెం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిటిఓ డి.కిరణ్ కుమార్, ఎంపీడిఓ వి.చంద్రశేఖర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గోపి కుమార్, డిప్యూటీ ఎంపీడీవో ఎం.వెంకటేష్, తాడేపల్లిగూడెం అకౌంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వరరావ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఆడిటర్లు, వస్త్ర దుకాణాల సిబ్బంది, కార్యాలయ సిబ్బంది మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి

-ఎంఈఓ హనుమ



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఎంఈవో వి.హనుమ సూచించారు. తాడేపల్లిగూడెం మండలంలో నూతనంగా ఉద్యోగాలు సాధించిన 23 మంది ఉపాధ్యాయులకు సోమవారం ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్బంగా హనుమ మాట్లాడుతూ పాఠశాల విద్యను బలోపేతం చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం మెగా డీఎస్సి నిర్వహించి, అర్హులైన వారిని ఉపాధ్యాయులుగా నియమించిందని చెప్పారు. ఉపాధ్యాయులు విధులను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందిస్తూ, సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది గ్రామస్తుల మన్ననలు పొందాలని వివరించారు.

## పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ సేవలు



**పోలవరం, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పోలవరం మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో సోమవారం ఆధార్ కార్డుల అప్డేట్, కొత్త ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆధార్ కార్డులో పేరు, చిరునామా మొబైల్ నెంబర్ వంటి వివరాలు సవరించుకోవడానికి ఈరోజు, రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పోస్టాఫీస్ సిబ్బంది తెలిపారు. అలాగే ప్రతి మనిషి జీవితంలో ఆధార్ కార్డు లేకపోతే భవిష్యత్తు లేదు అని ఏ ఆఫీసుకు వెళ్లిన ఆధార్ నెంబర్ అడుగుతారని పేర్కొన్నారు. కొత్త ఆధార్ అవసరమున్న స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

## డ్రోన్ పరిరక్షణలో పోలవరం పోలీసుల నిఘా



**పోలవరం, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పోలవరం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాలు అనుసరించి, పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ పవన్ కుమార్ పోలవరం పరిసర ప్రాంతాలను డ్రోన్ ద్వారా పరిశీలించారు. అసాంఘిక కార్యక్రమాలు, చట్టవిరుద్ధమైనపనులు, బహిరంగ మద్యపానం, కోడిపందాలు, పేకాట, అసాంఘిక కానీ కార్యకలాపాలపై బస్టాండ్, కాలేజీల వద్ద ఈవ్ టీజింగ్ పై డ్రోన్ నిఘా ఉంటుందని ఆ తదితర అంశాలు డ్రోన్ పర్యవేక్షణలో తెలుసుకోని, చర్యలు చేపట్టనున్నట్టు, ఎస్, ఐ.పవన్ కుమార్ తెలిపారు. భద్రతా అవగాహనలో భాగంగా బస్టాండ్ లోని మహిళ ప్రయాణికులకు అవగాహన కలిగించారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే డబ్ల్యూ.ఓ.ఎస్.ఏ. లక్ష్యం

## సంస్థ వ్యవస్థాపకులు సాయి మహంతీర్




**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 13(తెలుగురాష్ట్రం విలేకరి):** అత్యవసర పరిస్థితుల్లో ఏ సాయం అందని వారికి, ఆపదలో ఉన్న వారికి సేవ చేయడం, రక్తదానం చేయటం, పేదవాడి ఆకలి తీర్చటమే వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డబ్ల్యూ.ఓ.ఎస్.ఏ) లక్ష్యమని సంస్థ వ్యవస్థాపకులు చిరివేళ్ల సాయి మహంతీర్ అన్నారు. ఆయన సంస్థ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాల వివరాలను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. వింగ్స్ అఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థను 2017 సెప్టెంబర్ 24న ఆదిత్య డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ కారంగుల ఇంద్రనీల్ శివ వరప్రసాద్ స్ఫూర్తితో తాడేపల్లిగూడెంలో ఏర్పాటుచేసామని తెలిపారు. నలుగురితో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం 800 మంది సభ్యులకు చేరిందని చెప్పారు. యువతను సమాజ సేవా మార్గం వైపు నడిపిస్తుందని తెలిపారు. ఈ సంస్థ కేవలం తాడేపల్లిగూడెంలోనే కాక రాష్ట్రం నలుమూలల సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, రక్తదానం చేయడం, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం, ఉచిత వైద్య శిబిరం, మొక్కలు నాటడం, క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా వంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. వీటితోపాటు స్టూడెంట్ అవేర్నెస్ ప్రోగ్రాములు, సమాజం పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, యువతకు డ్రగ్స్ పై అవగాహన, బీచ్ క్లీనింగ్ డ్రైవ్స్,గిరిజనులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ఐదువేలకు పైగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తం అందించామన్నారు. పదివేలకు పైగా అన్నదాన కార్యక్రమాలు, 25 కు పైగా ఉచిత వైద్య శిబిరాలు, మొక్కలు నాటడం , విద్యార్థులకు, ప్రజలకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని సంస్థ వ్యవస్థాపకులు మహంతీర్ వివరించారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ తమ్మిశెట్టి సూర్య, మేనేజర్ గురజాల శ్రీనివాస్, ట్రెజరర్ విజ్జు గణేష్ పవన్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ పల్లెల వినయ్, పల్లెల స్వామి, కాకరపర్తి సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సారంగధర బస్తీలో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం




**రాజమహేంద్రవరం, అక్టోబర్ 13(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఆర్ ఎస్ ఎస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించి వంద సంవత్సరాలు పూర్తి కాబోతున్న సందర్భంగా దేశమంతా కూడా ఆర్.ఎస్.ఎస్ విజయదశమి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రాజమహేంద్రవరం సారంగధర బస్తి ప్రాంతంలో ఆదివారం సాయంత్రం సంఘ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు విచ్చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీ డాక్టర్ కేశవరావ్ బలిరామ్ పది మంది సభ్యులతో వంద సంవత్సరాల క్రితం ఈ సంస్థ ఏర్పాటు చేశారని అప్పటినుంచి కూడా ఆర్.ఎస్.ఎస్ ఎన్ని ఆటుపోట్లు ఉన్నప్పటికీ ఎదురులేకుండా దిగ్విజయంగా శత వసంతాలు పూర్తి చేసుకుందని సంఘం యొక్క గొప్పతనం వివరించారు. సంఘంలో ఉన్న ప్రతి వ్యక్తి కూడా దేశం కోసం ధర్మం కోసం పాటుపడుతూ ఉంటారని ఆ వ్యక్తి ఎంత గొప్పవాడైనా ధనికుడైన సామాన్య కార్యకర్తగా దేశం కోసం పాటుపడుతూ ఉంటాడని అంత గొప్ప నియమ నిబంధనలు ఉన్నటువంటి సంస్థ కనుకనే ఇప్పటివరకు దిగ్విజయంగా కొనసాగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా ఎన్నో సంస్థలు మధ్యలో వచ్చినప్పటికీ అవన్నీ కూడా కాలక్రమంలో కనుమరుగైపోయాయని తెలియజేశారు. ఆర్.ఎస్.ఎస్ తో పాటు అనేక సంస్థలు సంస్థకి అనుబంధంగా ఏర్పడి ముందుకి కొనసాగుతున్నాయి, అందులో విశ్వహిందూ పరిషత్ లాంటి సంస్థ లు కూడా ధర్మం కోసం, దేశం కోసం ప్రతిక్షణం కూడా కష్టపడుతున్నాయని తెలియజేశారు. ఈ దేశానికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా ముందుగా ఉండి సహాయం అందించేది కేవలం ఆర్.ఎస్.ఎస్ అని తెలియజేశారు. వరదలు గాని ప్రకృతిపత్తులు గాని సంభవించినప్పుడు సంఘ కార్యకర్తలు ఆయుధం లా పని చేస్తారని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మూడుసార్లు సంఘంపై నిషేధ విధించినప్పటికిని ఎక్కడ నిరుత్సాహపడకుండా మరింత ఉత్సాహంతో పనిచేసి సంఘం గొప్పతనాన్ని ఈ జాతికి తెలియజేసిందని అన్నారు.

## క్రీడాకారులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 13(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** ఒక క్రీడాకారిణికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే సహకారం అందించారు. రాజమహేంద్రి మహిళ కళాశాలలో చదువుతున్న 40వ డివిజన్‌కు చెందిన సున్నం భార్గవి రాష్ట్ర స్థాయి మహిళ క్రికెట్ పోటీలకు ఎంపికైంది. బౌలింగ్ ను అద్భుతంగా చేసే సదరు క్రీడాకారిణి ఆర్థికంగా ఇబ్బంది పడుతోంది, కనీసం కాళ్లకు సరైన షఉ కూడా లేదని సదరు డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఒక జత షఉ అందించడంతో పాటు ఆ క్రీడా కారిణికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు కావాల్సిన ఫీజులు చెల్లించడం, క్రీడా కారులను ప్రోత్సహించడం తమ ట్రస్టు ఆనవాయితీగా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, యిన్నమూరి దీపు, శెట్టి జగదీష్, మొకమాటి సత్యనారాయణ, మదన్ సింగ్, సింహా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె నొప్పి వచ్చిన వ్యక్తికి సీపీఆర్ చేయడం వల్ల ప్రాణాన్ని కాపాడవచ్చు సూపరింటెండెంట్ - డా. కె. మహేష్ బాబు



**కూనవరం, అక్టోబర్ 13(తెలుగురాష్ట్రం విలేకరి):** గుండె నొప్పి వచ్చినప్పుడు వెంటనే సీ. పీ. ఆర్ సరైన సమయంలో చేయడం వల్ల మనిషి ప్రాణాన్ని కాపాడ వచ్చని కూనవరం మండలం కోతులగుట్ట సీ హెచ్ సీ మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు తెలిపారు. సోమవారం నాడు ఆసుపత్రిలో గుండె నొప్పితో పడిపోయిన వ్యక్తికి సీపీఆర్ ఎలా చెయ్యాలనే విషయం సిబ్బందికి, ప్రజలకు ఆయన అవగాహనా కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా గుండె నొప్పి వచ్చిన వ్యక్తి స్పృహ కోల్పోయిన సందర్భంలో అతనికి సీపీ ఆర్ చేయడం మూలంగా గుండె కొట్టుకునే స్థితికి తీసుకు వచ్చి ప్రాణాలు నిలబెట్టవచ్చని తెలిపారు. ఈ విధానం ప్రతీ ఒక్కరూ చేయవచ్చని తెలిపారు. అనంతరం మానవ జీవితం గౌరవాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరు వైద్య అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించగల సమాజాన్ని నిర్మించడానికి నేను కట్టుబడి ఉంటానని సురక్షితమైన, ఆరోగ్యవంతమైన సమాజాల నిర్మాణానికి తోడ్పడే అవగాహన శిక్షణ విద్యుత్ కార్యక్రమాలకు నేను చురుగ్గా మద్దతిస్తానని నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సాచర్లు, సమాజ సభ్యులందరూ సిపిఆర్ గురించి అవగాహన పొందాలని దాని ప్రాణ రక్షక ప్రాముఖ్యతను తెలుసుకొని నేను ప్రోత్సహిస్తానని ఈ సందర్భంగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. సీ హెచ్ తేజ, హెడ్ నర్స్ బి. బొజ్జి, యూ డీ సీ శ్రీనివాస్ రెడ్డి, స్టాఫ్ నర్సులు పలీనా, అనసూర్య, తులసి, దేవి ప్రసన్న, నగేష్, జోగారావు, సతీష్, తేజ, బాపిరాజు, అఖిల్, వెంకన్న, దిలీప్ కుమార్, శ్రావని, మరియమ్మ, భువన, రమాదేవి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యంపై ఎక్సైజ్ సిఐకి వినతి పత్రం



**పోలవరం, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పోలవరం మండల వైయస్సార్ సిపి మండల అధ్యక్షులు బుగ్గ మురళీకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యం ఏరులై పారుతుందని, కల్తీ మద్యంపై సిబిఐ విచారణ జరపాలని పోలవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ధ్వజమెత్తారు. కల్తీ మద్యం తాగి అమాయకులు అయినా ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. పోలవరం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బుగ్గ మురళి కృష్ణ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులతో, మెయిన్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి పోలవరం ఎక్సైజ్ ఆఫీస్ వద్ద కల్తీ మద్యంపై, బెల్ట్ షాపులపై చర్యలు చేపట్టాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎక్సైజ్ సిఐ వీర బ్రహ్మనికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు సుంకర వెంకటరెడ్డి, కలుం హేమ కుమారి, మున్ని, చాన్, శ్యామ్, సోబ్బనమోహన్, ఈర్నాల జాన్ తదితర కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు విడుదల చెయ్యండి




**చింతలపూడి, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు పెండింగ్ పీఎఫ్ లను విడుదల చేయాలని కోరుతూ స్థానిక ఏరియా ఆసుపత్రి నందు పారిశుద్ధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సంఘం ఏఐటియుసి అనుబంధం శాఖ అధ్యక్షురాలు తొర్లపాటి మరియమ్మ మాట్లాడుతూ గత మూడు నెలలుగా పెండింగ్ జీతాలు విడుదల చేయాలని 15 నెలల పిఎఫ్ బకాయిలు విడుదల చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం కాంట్రాక్టర్ వ్యవస్థ మారినప్పటికీ మళ్లీ అదే కాంట్రాక్టుకి టెండర్ వచ్చిన పాత బకాయిలు విడుదల చేయకుండా పాత బిఎఫ్ లు విడుదల చేయకుండా అదే కాంట్రాక్టర్ కే టెండర్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా వైద్య అధికారులను ప్రశ్నించారు. ఆ కాంట్రాక్టర్ పెండింగు బిల్లులు చెల్లించకుండా అతనికి కే కాంట్రాక్టర్ ఇవ్వడం వెనుక జిల్లా వైద్యాధికారుల ప్రమేయం ఉందని. తక్షణం కాంట్రాక్టర్ ని మార్చి పాత బకాయిలు చెల్లించి కొత్త కాంట్రాక్టర్కు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారులకు సూచించారు. ఈ ధర్నాలో రాజు, నాగరాజు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పారిజాత గిరి హుండీ ఆదాయం లెక్కింపు



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 13 (తెలుగురాష్ట్రం విలేఖరి):** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం పారిజాత గిరి హుండీ ఆదాయం లెక్కింపు 90 రోజులుగాను 12 లక్షల 88 వేల 615 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగల శ్రీనివాస్ తెలిపారు. లెక్కింపులో ఏలూరు దేవాలయ ధర్మాదాయ శాఖ తనికిదారుడు ఇన్స్పెక్టర్ బాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. ఈ హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అబ్బిన దత్తాత్రేయ, గొట్టుముక్కల భాస్కర్ రాజు, వాసవి సాయి నగేష్, ఏలూరు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ వారు, కామయ్యపాలెం సేవా సంఘం వారు, అర్చకులు, సిబ్బంది, ఇండియన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి కలగర శ్రీనివాస్ తెలిపారు.

# 15 ఏళ్ళుగా నిర్మాణం ఆగిపోయిన భోజనశాల భవనం

## విద్యార్థుల ఆహారానికి అవరోధం!

- గిరిజన సంక్షేమ శాఖ నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం.
- వర్షాకాలంలో నేలపై కూర్చుని భోజనం చేసే విద్యార్థులు.
- పైకప్పు లేని నిర్మాణం చెత్త గూడెంగా మారింది.
- స్థానికులు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్.
- విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం భవనం పనులు వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి.



**చింతపల్లి, సెప్టెంబర్ 13 (తెలుగు రాష్ట్ర ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని లోతుగడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో విద్యార్థుల భోజన సౌకర్యం కోసం 15 ఏళ్ళ క్రితం ప్రారంభించిన భవనం నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ పాఠశాలలో 430 మంది గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారందరికీ ప్రతిరోజూ సమూహ భోజనం ఏర్పాటు చేయాల్సి ఉండటంతో ప్రత్యేక భోజనశాల అవసరం తలెత్తింది. ప్రభుత్వం నిధులు కేటాయించడంతో అప్పట్లో నిర్మాణం ప్రారంభమైంది. పునాదులు, స్తంభాలు వరకు మాత్రమే పనులు జరగగా అప్పటి నుండి నేటి వరకు పనులు నిలిచిపోయాయి. పైకప్పు లేకపోవడంతో నిర్మాణం క్రమంగా శిథిలావస్థకు చేరింది. స్థంభాల మధ్య గడ్డి, పొదలు మొలుస్తూ ఆ ప్రదేశం చెత్త గూడెంగా మారిపోయింది. ఈ కారణంగా విద్యార్థులు ప్రస్తుతం తాత్కాలిక రేకుల షెడ్యూలలో, కొన్నిసార్లు వర్షం లేని రోజుల్లో బహిరంగ ప్రదేశాల్లోనే భోజనం చేయాల్సి వస్తోంది. వర్షాకాలం అయితే పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. విద్యార్థులు తడిసిన నేల మీద కూర్చుని భోజనం చేయాల్సి వస్తున్నదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిజంగానే గిరిజన విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచిస్తే, 15 ఏళ్ళుగా నిలిచిపోయిన ఈ భవనం పనులను వెంటనే పునఃప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక గ్రామ పెద్దలు మాట్లాడుతూ నిర్మాణం పూర్తి కాలేకపోవడం వల్ల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. పేద గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం తక్షణమే ప్రభుత్వం స్పందించాలని కోరారు. పాఠశాల సిబ్బంది కూడా పలుమార్లు పై అధికారులకు విన్నవించినప్పటికీ, పనులు తిరిగి ప్రారంభించేందుకు ఎటువంటి చర్యలు కనిపించలేదని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులతో పాటు అల్లూరు జిల్లా కలెక్టర్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తక్షణమే ఈ సమస్యపై స్పందించి భోజనశాల భవనాన్ని పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# వరద ఉధృతికి కొట్టుకుపోయిన కప్పల రహదారి..!

- ఎడతెరిపి వర్షాలతో స్తంభించిన రాకపోకలు%-%ప్రజలు తీవ్ర ఆవేదన.
- తాజంగి పంచాయతీ పరిధిలో రవాణా వ్యవస్థ పాక్షిక స్థంభన.
- ప్రతి వర్షాకాలంలో ఇదే దుస్థితి%-%అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం.
- తక్షణ పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి.





**చింతపల్లి, అక్టోబర్ 13 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో ఎడతెరిపిలేని వర్షాలకు రవాణా వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. మండలంలోని కప్పలబెన్నవరం%-%కప్పల గ్రామాల మధ్య ప్రధాన రహదారి వరద నీటికి కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సోమవారం తెల్లవారుజాము నుంచే కురుస్తున్న వర్షాల తీవ్రత పెరగడంతో వాగులు, చెరువులు పొంగిపొర్లాయి. వాటి ప్రభావంతో రహదారి ఒక భాగం గండిపడి పూర్తిగా తెగిపోయింది. రెండు గ్రామాల తో పాటు చింతపల్లి జిమాడుగుల మండలాల మధ్య రాకపోకలు పూర్తిగా ఆగిపోయి ప్రజలు ఇరుక్కుపోయారు. తాజంగి పంచాయతీ పరిధిలోని కప్పలబెన్నవరం%-%కొత్తపాలెం పంచాయతీ కప్పల గ్రామాలను కలుపుతున్న ఈ రహదారి స్థానిక ప్రజలకు ప్రాధాన్యమైన జీవనాధార మార్గం. పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్లు వంటి అవసరాల కోసం ప్రజలు ఈ మార్గంపైనే ఆధారపడుతుంటారు. చుట్టుపక్కల ప్రజలు మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో రహదారి దెబ్బతింటోంది. అధికారులు పునర్నిర్మాణం చేస్తామని అమలు కాని హామీ ఇస్తారు కానీ పనులు సక్రమంగా పూర్తి కావడం లేదు. ఈసారి రహదారి పూర్తిగా కొట్టుకుపోవడంతో మేము బయటకు వెళ్లలేకపోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు అధికారులను వెంటనే స్పందించి రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తాత్కాలికంగా వంతెన ఏర్పాటు చేయడం ద్వారా కనీసం పాదచారుల రాకపోకలు సులభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వర్షాల తీవ్రత తగ్గిన వెంటనే శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, రహదారి పునర్నిర్మాణానికి అత్యవసర నిధులు కేటాయించాలని గ్రామ పెద్దలు డిమాండ్ చేశారు. వర్షం తగ్గి ముఖం పట్టడంతో చుట్టుపక్కల గ్రామస్తులు కొట్టుకుపోయిన రోడ్డు వద్దకు చేరుకొని తాత్కాలికంగా కర్రలు ఏర్పాటు చేసి రాకపోకలు సాగిస్తున్నారు.

# బెన్నవరం వంతెనపై వరద ఉధృతి..!

- ఎడతెరిపిలేని వర్షాలతో ఏజెన్సీ జీవనం స్తంభన.
- రాకపోకలకు ప్రజలు బంద్%-విద్యార్థులు, రోగులు ఇబ్బందులు.

**చింతపల్లి, అక్టోబర్ 13 (తెలుగు రాష్ట్ర ప్రతినిధి):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ మండలాల్లో వర్షాలు మళ్లీ బీభత్సం సృష్టిస్తున్నాయి. సోమవారం తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన వర్షం ఎడతెరిపిలేకుండా కురుస్తూ జీవనాన్ని స్తంభింపజేసింది.

**జనజీవనం అస్తవ్యస్తం.**

వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాలు నీటిముంపులో చిక్కుకుని బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ముఖ్యంగా బెన్నవరం పంచాయతీ పరిధిలోని వంతెనపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలను పూర్తిగా అడ్డుకుంది. వంతెన ఇరువైపులా వందలాది మంది ప్రయాణికులు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నారు.





గ్రామాల మధ్య రోడ్లు దెబ్బతిన్నాయి. వంతెనలు, వంకలు, రహదారులపై వరద నీరు ప్రవహిస్తూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆస్పత్రులకు వెళ్లే రోగులు, నిత్యావసర సరుకులు తెచ్చుకునే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మొబైల్ సిగ్నల్ లేని కారణంగా ప్రజలు సమాచారాన్ని పొందడంలో ఇబ్బంది పడుతున్నారు.

**గ్రామస్థుల ఆవేదన.**

ఉదయం నుంచి వర్షం తగ్గే సూచనలు లేకుండా కురుస్తోంది. వంతెన కింద నీటి మట్టం వేగంగా పెరుగుతోంది. వర్షం ఇలాగే కొనసాగితే రాత్రికి గ్రామం పూర్తిగా ముంపులోకి వెళ్లే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. కొంతమంది వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు పాఠశాల భవనాలు, కమ్యూనిటీ భవనాల్లో తాత్కాలికంగా ఆశ్రయం పొందుతున్నారు.

**అల్లూరి ఏజెన్సీలో ముంచెత్తిన వర్షపాతం.**

చింతపల్లి,లోతుగడ్డ జంక్షన్, లంబసింగి, తాజంగి, లోతుగడ్డ, అన్నవరం పరిసర ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు పడింది. కొండ ప్రాంతాల్లో చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. వర్షాలు మరికొన్ని గంటలు కొనసాగే పలు గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం స్పష్టంగా ఉంది.

# కారు పల్టీ - త్రుటిలో తప్పిన ప్రమాదం





**తెలుగు రాష్ట్రం: కుక్కునూరు 13 సోమవారం**

ఏలూరు జిల్లా కుకునూరు సమీపంలో కల్వర్టు వద్ద అదుపుతప్పి కారు పల్టీ వివరాల్లోకి వెళ్తే ఏలూరు జాన్ షద్రక్, తన భార్య రాని కలిసి సొంత ఊరు రాజమండ్రి నుంచి సోమవారం ఉదయం ఐదు గంటలకు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల వెళ్ళుటకు బయలుదేరినారు, కుకునూరు సమీపముగా వచ్చేసరికి కారు అదుపు తప్పడంతో అశ్వరావుపేట రూటు కుక్కునూరు సమీపాన కలవట్లోకి కారు దూసుకెళ్లి ఫల్టీ కొట్టింది, కారులో ఉన్న ఏలూరి షద్రక్ తన భార్య రాణి స్వల్ప గాయాలతో పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు,కారు పల్టీ కొట్టిన సమాచారం కుక్కునూరు మండల టిడిపి అధ్యక్షుడు ములి శెట్టి నాగేశ్వరరావు (నాగు) మంచి మనసుతో స్పందించి సమీపంలో ఉన్న ప్రోక్లైన్ సంఘటన స్థలానికి తీసుకెళ్లి ప్రమాదానికి గురైన కారును వెలికి తీసినారు, స్వల్ప గాయాలతో బయటపడిన ఏలూరి షద్రక్కును తన భార్యను రాణిని పరామర్శించి కల్వర్టులో లోతైన నీళ్లలో కూరుకుపోయిన కారును ప్రోక్లైన్ సహాయంతో వెలికి తీసినారు, కాగా సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై రాజారెడ్డి చేరుకొని సంఘటన వివరాలు కారు నడిపిన ఏలూరి సద్రకును వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# గ్రామాభివృద్ధి దిశగా ఆది కర్మయోగి అభియాన్.

**మౌలిక సదుపాయాలపై ముందస్తు ప్రణాళికలతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పణ.**

**బలపం పంచాయతీ సర్పంచ్ రమేష్ నాయుడు.**



**చింతపల్లి, అక్టోబర్ 13 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని మారుమూల బలపం పంచాయతీ పరిధిలో జోహార్, వేలంజువ్వి, దిగవలసపల్లి గ్రామాల్లో ఆది కర్మయోగి అభియాన్ గ్రామ సభ ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి దిలీప్ కుమారి అధ్యక్షత వహించగా, పంచాయతీ సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం గ్రామాభివృద్ధికి దోహదం చేసే దిశగా ఎంతో కీలకమని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు సమర్పిస్తామన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ అభివృద్ధికి స్వయంగా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొంటూ, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం, విద్యా రంగాల అభివృద్ధికి పంచాయతీ ప్రత్యేక దృష్టి సారించనుందని తెలిపారు. గ్రామ సభలో ప్రజలు రహదారుల మరమ్మత్తులు, పాఠశాల భవన నిర్మాణం, విద్యా సదుపాయాల మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థ పూర్తి చేయడం వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వాటిని నమోదు చేసి త్వరలోనే ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు జానకమ్మ, చిట్టిబాబు, కూటమి నాయకులు నారాయణరావు, పీసా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేగ నియంత్రణకు వాహనదారులు సహకరించాలి.

**లైసెన్స్, హెల్మెట్ లేకుంటే చర్యలు తప్పవు.**

**చింతపల్లి ఎస్ఐ వెంకటరమణ హెచ్చరిక.**





**చింతపల్లి, అక్టోబర్ 13 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. చింతపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై%-%2 ఎం. వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహన తనిఖీలు చేపట్టారు. సీఐ వినోద్ బాబు ఆదేశాల మేరకు బస్‌స్టాండ్ సమీపంలో, పీహెచ్‌సీ రోడ్డు, ఏజెన్సీ మార్గాల వద్ద ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారీలు, ట్రాక్టర్లను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటరమణ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు కలిసి ప్రయాణించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. వేగాన్ని నియంత్రించాలి. మీ కుటుంబ సభ్యుల భద్రత మీ చేతిలోనే ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనిఖీలలో వాహన పత్రాలు లేని డ్రైవర్లపై కేసులు నమోదు చేసి, పత్రాలు లేని కొన్ని వాహనాలను సీజ్ చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను అక్కడికక్కడే అప్రమత్తం చేశారు. పాఠశాల, కాలేజీ విద్యార్థులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. పట్టణం మరియు పరిసర గ్రామాలలో తరచుగా ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తామని, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగిస్తామని తెలిపారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# నకిలీ మద్యం అరికట్టాలి

## ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్





కొత్తపేట: అక్టోబర్ 13 ( తెలుగు రాష్ట్రం )

రాష్ట్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న నకిలీ మద్యం తయారీ, విక్రయాలను అరికట్టాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతూ కొత్తపేటలో నిరసన కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారి ఆదేశాల మేరకు, మాజీ అమూడా చైర్మన్ మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్ రాజు గారి ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. “నారా వారి సారా మాకొద్దు బాబోయ్!” అంటూ నినాదాలు చేస్తూ డేవిడ్ రాజు గారి ఇంటి వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరిన నాయకులు, ఎక్సైజ్ కార్యాలయం వద్దకు చేరి ఎక్సైజ్ సిఐ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ గారు హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో నకిలీ మద్యం ఒక కుటీర పరిశ్రమగా మారి, అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన విమర్శించారు. ఎక్సైజ్ అధికారుల దృష్టికి బెల్ట్ షాపుల సమస్యలు, నకిలీ మద్యం విక్రయాల వివరాలు తీసుకువచ్చి, వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# యోగ నరసింహునిగా శ్రీనివాసుడు

## వాడపల్లిలో వైభవంగా బ్రహ్మోత్సవ వేడుకలు





కొత్తపేట: అక్టోబర్ 13 ( తెలుగు రాష్ట్రం )

ఆత్రేయపురం కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నయనమనోహరంగా కొనసాగాయి. ఉత్సవాల నాలుగవ రోజు కార్యక్రమాలు ఉదయం విష్వక్సేన పూజతో ప్రారంభమయ్యాయి. అనంతరం ఋత్వికులు పుణ్యాహవచనము, అష్టకళశారాధన, మహాస్నపనము, ప్రధాన హెూమములు నిర్వహించారు. జగత్‌కళ్యాణ నిమిత్తం శ్రీ శ్రీనివాస కళ్యాణం ఘనంగా జరిగింది. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తరపున ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారి సేవలు, హెూమాలు, తీర్థ ప్రసాద వితరణ భక్తిపర వాతావరణంలో సాగాయి. సాయంత్రం స్వస్తివచనము, విశేషార్చన, చతుర్వేద స్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. వాహన సేవలో భాగంగా స్వామివారు యోగ నరసింహ స్వామి అలంకరణలో సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రహ్లాద రక్షకుడైన యోగ నరసింహ రూపంలో స్వామివారి దర్శనానికి భక్తజనం తాకిడి నెలకొంది. గోవింద నామస్మరణతో వాడపల్లి ఆగమాగమాల వీధులు మార్మోగాయి. మహిళల కోలాటాలు, భక్త బృందాల గోవింద నినాదాలతో వాహన సేవ అంగరంగ వైభవంగా జరిగింది.

# లింగ వివక్షను నిర్మూలిద్దాం - ఆడబిడ్డను రక్షిద్దాం



ఆలమూరు, అక్టోబర్ 13:( తెలుగు రాష్ట్రం)

నేటి సమాజంలో లింగ వివక్షను పూర్తిగా నిర్మూలించి, ఆడబిడ్డను రక్షించడం ద్వారా సృష్టిని కాపాడాలని ఎంఈఓలు భమిడిపాటి అప్పాజీ, ఎన్.రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. లింగ వివక్షత నిర్మూలన వారోత్సవాల సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది కె.శ్వేత, కె.సుజాత, జి.లోవకుమారి ఆధ్వర్యంలో, ప్రధానోపాధ్యాయురాలు కె.ఉమాదేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సదస్సును ఎంఈఓలు ప్రారంభించి మాట్లాడుతూ, లింగ వివక్షత వల్ల సమాజంలో కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఆడబిడ్డపై వివక్ష చూపడం సామాజిక నేరమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారు లేదా ప్రోత్సహించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించినవారికి జైలు శిక్ష, జరిమానా తప్పవని సూచించారు. గ్రామ స్థాయిలోని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులకు లింగ వివక్షత ప్రభావాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ఎం.ఎస్.ఎన్.రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏ.వివి.రాజా, బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, ఆర్.బాలమణి, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తగ్గిన జీఎస్టీ లబ్ధి వినియోగదారులకు చేరాలి

## సహాయ కార్మిక అధికారి నాగమల్లేశ్వరరావు



ఆలమూరు, అక్టోబర్ 13:( తెలుగు రాష్ట్రం)

నూతనంగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 లో 5 శాతం, 18 శాతం స్లాబులు మాత్రమే అమలులో ఉన్నాయని మండపేట సహాయ కార్మిక అధికారి నాగమల్లేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆలమూరులో నిర్వహించిన జీఎస్టీ అవగాహన వారోత్సవాల లో భాగంగా వ్యాపారులు, వినియోగదారుల కోసం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త జీఎస్టీ విధానం కింద రోజు వారీ వినియోగ వస్తువులపై భారీగా పన్ను తగ్గింపులు అమలులోకి వచ్చాయని తెలిపారు. వ్యాపారులు జీఎస్టీ తగ్గింపుల లబ్ధి వినియోగదారులకు అందేలా చూడాలని కోరారు. “సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్” నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. తగ్గిన పన్ను ధరలు వినియోగదారులకు చేరితే ప్రజలకు మేలు జరగడంతో పాటు వ్యాపార అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

# కలెక్టర్ వెట్రిసెల్విని కలిసిన జెసి అభిషేక్

ఏలూరు, అక్టోబర్ 13:( తెలుగు రాష్ట్రం)



ఏలూరు జిల్లా జాయింటు కలెక్టరుగా యం.జె.అభిషేక్ గౌడ సోమవారం పదవీభాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పౌరసరఫరాల శాఖ మరింత పటిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు . జిల్లాలో రైతుసేవా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభంకానున్న దృష్ట్యా ప్రతీ రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందేలా , ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో వారం రోజులు పాటు జరిగే హేలాపురి ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చూడాలని సూచించారు. అంతకుముందు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ ని జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ లు పూలమొక్కలు అందించి, ఘన స్వాగతం పలికారు.

## వాడపల్లి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే బండారుకి

# ఆహ్వాన పత్రం అందజేత

కొత్తపేట, అక్టోబర్ 13:( తెలుగు రాష్ట్రం )

ఆత్రేయపురం మండలం కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గారిని ఆహ్వానించారు. వాడపాలెం గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు కలిసి ఎమ్మెల్యేకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, వాడపల్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అత్యంత సమగ్రమైన విధంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం నియోజకవర్గ వ్యాప్తంగా సాయంత్రం 6 గంటల నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు.భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని ఎమ్మెల్యే కోరారు.



# ఒకేరోజు బాధ్యతలు స్వీకరించిన 12 మంది డీఎస్సీ ఉపాధ్యాయులు



లక్కవరం, అక్టోబర్ 13:( తెలుగు రాష్ట్రం)

లక్కవరం గ్రామానికి చెందిన 12 మంది డీఎస్సీ ఉపాధ్యాయులు. ఒకే రోజు బాధ్యతలు స్వీకరించారు. మొదటి సంతకం కన్నీళ్లతోపాటు కష్టాన్ని గుర్తుచేసాయి. కూటమి ప్రభుత్వంలో తెలుగు పండితులుగా ఉపాధ్యాయుడుని కావడం చాలా సంతోషంగా ఉంది జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన డీఎస్సీ ఉపాధ్యాయుడు గోళ్ళ బాల గంగాధర్. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన బాల గంగాధర్ డీఎస్సీ విజయం సాధించి ఉపాధ్యాడుగా సోమవారం ద్వారకాతిరుమల మండలం మారంపల్లి జడ్పీహెచ్ హై స్కూల్ లో తెలుగు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు లక్కవరం గ్రామానికి మిగిలిన వారు కూడా వారికి కేటాయించిన పాఠశాలల్లో బాధ్యతలు తీసుకున్నారు.

# పిజిఆర్ యస్ లో అందిన ప్రతి అర్జీకి పారదర్శకత, నాణ్యతతో పరిష్కారం చూపాలి.

**అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నిర్ణీత గడువులోపుగానే పరిష్కరించాలి.**
**అర్జీలు రీఓపెనుకు ఆస్కారం లేకుండా చూడాలి.**
**పిజిఆర్ యస్ లో అందిన అర్జీలు 224.**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



ఏలూరు, అక్టోబర్ 13:( తెలుగు రాష్ట్రం)



జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర రావు, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, జడ్పీ సిఇవో యం.శ్రీహరి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, సర్వే ఏడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా అధ్యయనం చేసి తమ సిబ్బందితో నిర్ణీత గడువు లోపుగానే పరిష్కారం చూపాలన్నారు. ఒక్కోసారి ఫిర్యాదు పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదారులతో స్వయంగా అధికారులు మాట్లాడాలని అన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెనువెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ రోజు పిజిఆర్ యస్ లో వచ్చిన అర్జీలలో కొన్ని. దెందులూరు మండలం సానిగూడెంకు చెందిన తోట పోతురాజు నా పంట భూమికి రీ సర్వే చేయించి, ఆన్లైన్ చేయించాలని అర్జీ ఇచ్చారు, చింతలపూడి మండలం పొనుకుమాడు గ్రామానికి చెందిన చిట్టూరి రవీంద్రబాబు మా గ్రామంలో దేవుడి మాన్యం భూమిని కబ్జా చెయ్యాలని కొందరు నకిలీపత్రాలు సృష్టించి ప్రయత్నం చేస్తున్నారు. పూర్తి విచారణ చేసి న్యాయం చెయ్యాలని కోరారు, ముసునూరు మండలం గోపవరంకు చెందిన కె.వెంకటేశ్వరమ్మ నా భర్త చనిపోయారు. ఇద్దరు పిల్లలుతో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. ఏ బ్యాంకులో ఏటువంటి ఋణాలు లేవు కాని జాతీయ బ్యాంకులో మూడు రకాలు ఋణాలు ఉన్నాయని బ్యాంకు నుండి కబురు చేశారు. విచారణ చేసి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంకు చెందిన వీరంకి సురేష్ ఆర్ %ఒ% ఆర్ ప్యాకేజీలో నాపేరుకు బదులు వేరేవారికి నష్టపరిహారం ఇవ్వడం జరిగింది, విచారణ చేసి నాకు పరిహారం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిఎస్టీ తగ్గింపుపై చివరి వ్యక్తి వరకూ పూర్తి అవగాహన కల్పించాలి.

ఏలూరు, అక్టోబర్ 13:( తెలుగు రాష్ట్రం)



సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ లో భాగంగా సోమవారం స్థానిక శాంతినగర్ పోలీసు పెట్రోల్ బంకు నుండి పాత బస్టాండు వరకు బైక్ ర్యాలీ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి , జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ హెల్మెంట్లు ధరించి స్వయంగా బైక్ లు నడిపి ప్రజలకు జోష్ నింపారు. ఈ బైక్ ర్యాలీ శాంతినగరు పోలీసు పెట్రోల్ బంకు నుండి పాత బస్టాండు వరకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టీ సంస్కరణలు వల్ల తగ్గిన ధరలు ప్రతి కుటుంబానికి ఆర్థికలబ్ధి కలుగుతుందన్నారు. వినియోగ వస్తువులు ధరలు గణనీయంగా తగ్గాయని, ప్రజలకు ఈ లాభాలు ప్రత్యక్షంగా చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ ప్రచారం ద్వారా ప్రజలలో అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. టీవీలు, ఏసీలు, మిక్సీలు, వాషింగ్ మిషన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గింపుతో వినియోగ దారులకు రూ 5 వేలు నుండి రూ 15 వేలు వరకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి వర్గాలు కుటుంబాలకు ఆర్థిక లాభం కలుగుతోందని చెప్పారు. ఎవ్వరైనా ఇంకనూ పాత రేట్లకే వస్తువులు అమ్మినచో ప్రశ్నించాలని, టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమీషనరు నాగార్జున రావు, జెడ్పీ సిఇవో యం.శ్రీహరి, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, ఉప రవాణా కమీషనరు షేక్ కరీం, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వరరావు, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

SPORTS NEWS

https://epaper.teluguraastram.com

అమలాపురం
అక్టోబర్ 14,
మంగళవారం 2025



● నాలుగో రోజు ముగిసిన ఆట..

# విజయానికి 58 పరుగుల దూరంలో భారత్

**వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ విజయానికి 58 పరుగుల దూరంలో నిలిచింది. 121 పరుగుల లక్ష్యఛేదనలో నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి టీమ్ఇండియా 63/1తో నిలిచింది. కేఎల్ రాహుల్ (25లి), సాయి సుదర్శన్ (30లి) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారీ శతకం బాదిన యశస్వి జైస్వాల్ (8) ఈసారి త్వరగా పెవిలియన్ చేరాడు.**



ఫాలోఆన్‌లో ఓవర్‌నైట్ 173/2 స్కోరుతో నాలుగో రోజును ప్రారంభించిన విండీస్ 390 పరుగులకు ఆలౌటైంది. కాంప్‌బెల్ (115.. ఓవర్‌నైట్ 87), షై హోప్ (103... ఓవర్‌నైట్ 66) సెంచరీలు చేశారు. జస్టిన్ గ్రీవ్స్ (50లి), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించారు. కుల్‌దీప్ యాదవ్ 3, బుమ్రా 3, సిరాజ్ 2, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ తీశారు.

తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేయగా.. విండీస్ 248 పరుగులకే కుప్పకూలి 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్‌లో పడింది. కాంప్ బెల్, హోప్ సెంచరీలు చేసి విండీస్‌ను ఇన్నింగ్స్ ఓటమి నుంచి గట్టెక్కించారు. తొలి సెషన్‌లో కాంప్‌బెల్‌ని ఔట్ చేసిన కుల్‌దీప్ భారత్‌కు బ్రేక్ అందించాడు. ఈ క్రమంలో లంచ్ బ్రేక్ సమయానికి వెస్టిండీస్ 252/3తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. రెండో సెషన్‌లో భారత బౌలర్లు పుంజుకోవడంతో వరుసగా వికెట్లు కోల్పోయింది. సెంచరీ చేసిన కాసేపటికే షై హోప్‌ను సిరాజ్ బౌల్డ్ చేశాడు. తర్వాత కుల్‌దీప్ స్వల్ప వ్యవధిలో టెవిన్ ఇమ్లాచ్ (12), రోస్టన్ ఛేజ్, ఖేరీ పియర్ (12)లను ఔట్ చేసి విండీస్‌ను దెబ్బకొట్టాడు.

బుమ్రా కూడా జోరందుకుని జోమెల్ వారికన్ (3), అండర్సన్ ఫిలిప్ (2)ని వరుస ఓవర్లలో పెవిలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో జస్టిన్ గ్రీవ్స్, జైడెన్ సీల్స్ క్రీజులో పాతుకుపోయారు. భారత బౌలర్లు వికెట్ కోసం ఎంత ప్రయత్నించినా నిలకడగా ఆడారు. దీంతో టీ బ్రేక్ సమయానికి విండీస్ 361/9తో నిలిచింది. చివరి సెషన్‌లో మరో 29 పరుగులు చేసి వెస్టిండీస్ ఆఖరి వికెట్ కోల్పోయింది. బుమ్రా బౌలింగ్‌లో సీల్స్ పదో వికెట్‌గా వెనుదిరిగాడు. గ్రీవ్స్, సీల్స్ పదో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యాన్ని (132 బంతుల్లో) నెలకొల్పడం విశేషం.

# ‘యశస్వి అంటే గిల్‌కు అసూయ’..

## ఫ్యాన్స్ కామెంట్లపై మాజీ క్రికెటర్ ఫైర్



**వెస్టిండీస్‌తో రెండో టెస్టులో భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ (175) డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో సమన్వయలోపం కారణంగా యశస్వి రనౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. దీంతో గిల్ తీరుపై సోషల్ మీడియాలో తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. నితీశ్ కుమార్ పిలవగానే వెనక్కి చూడకుండానే వెళ్లిపోయిన గిల్.. యశస్వి కాల్‌ను మాత్రం పట్టించుకోకపోవడంపై అభిమానులు కామెంట్లు చేశారు. యశస్వి అంటే గిల్‌కు అసూయ అని అందుకే రనౌట్ చేశాడంటూ వ్యాఖ్యలు వినిపించాయి. దీనిపై భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా స్పందించాడు. ఇలాంటి కామెంట్లు ఎలా చేయగలరంటూ ఆగ్రహం వ్యక్తంచేశాడు.**

### వరుసగా రెండో ఓటమి..

### భారత్ సెమీస్ అవకాశాలు ఎలా ఉన్నాయంటే?

“నితీశ్ పిలిచినప్పుడు గిల్ పరుగు కోసం వెళ్లిపోయాడు. జైస్వాల్ విషయంలో మాత్రం అలా చేయలేదు. ఎందుకు? యశస్వి అంటే గిల్‌కు అసూయ అని చాలామంది వ్యాఖ్యలు చేశారు. ఇలాంటిదే రోహిత్ - విరాట్ విషయంలోనూ కామెంట్లు చేశారు. కానీ, టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచినప్పుడు వారిద్దరూ దాండియా ఆడారు. కన్నీళ్లతో ట్రోఫీలను అందుకొన్నారు. ఒకరినొకరు కౌగిలించుకున్నారు. ఇప్పుడు మళ్లీ మీరు (అభిమానులనుద్దేశించి) యశస్వి - గిల్ విషయంలోనూ ఇదేతరహాలో నెగిటివిటీ క్రియేట్ చేస్తున్నారు. వారిద్దరూ స్నేహితులు. ఒకే జట్టుకు ఆడుతున్నారు. అక్కడ ఎవరి తప్పిదమనేది పక్కనపెడితే.. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆ ఇద్దరూ చాలా చక్కగా మాట్లాడుకుంటూ కనిపించారు. యశస్వి కూడా స్పందించాడు. ఆటలో ఇవన్నీ భాగమేనని చెప్పాడు. కానీ, అభిమానులు మాత్రం వాటిని పట్టించుకోరు. ‘ఫ్యాన్స్ ఆర్మీ’లను క్రియేట్ చేసి పెద్ద యుద్ధమే చేస్తున్నాయి. ఆ ప్లేయర్లు ఇద్దరూ ప్రత్యర్థులుగా ఆడుతున్నారేమో అనుకొనేలా ఫ్యాన్స్ వార్ ఉంటాయి. గిల్ - యశస్వి ప్రయాణం ఇప్పుడిప్పుడే దూసుకుపోతోంది. ఈ సమయంలో ఇలాంటి ట్రోలింగ్‌లు చేయకండి. భారత క్రికెట్‌ను ఇంకా ముందుకెలా తీసుకెళ్లాలో చూడండి” అని చోప్రా వ్యాఖ్యానించాడు.

# జ్యోత్స్నకు 11వ పిఎస్ఎ టైటిల్

### జపాన్ ఓపెన్ స్క్వాష్ ఫైనల్లో హయాపై గెలుపు



యోకోహమా(జపాన్): భారత మహిళా స్క్వాష్ సంచలనం జ్యోత్స్న చిన్నప్ప సంచలనం సృష్టించింది. సోమవారం జరిగిన జపాన్ ఓపెన్ స్క్వాష్ ఫైనల్లో 3వ ర్యాంకర్ ఈజిప్ట్‌కు చెందిన హయా అలీని ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఫైనల్లో 10వ ర్యాంకర్ జ్యోత్స్న 11-5, 11-9, 6-11, 11-8 తేడాతో హయా అలీని చిత్తుచేసింది. ఈ మ్యాచ్ సుమారు 38నిమిషాలసేపు సాగిం ది. విజేతగా నిలిచిన జ్యోత్స్నకు 15వేల అమె రికన్ డాలర్ల ప్రైజ్ మనీ దక్కింది. సెమీస్‌లో జ్యోత్స్న 11-7, 11-1, 11-5తో నాల్గవ ర్యాంకర్ రానా ఇస్మాయిల్(ఈజిప్ట్)ను ఓడించి ఫైనల్‌కు చేరింది.

# ‘ఇప్పుడు బాబర్ డ్రామా చేస్తాడు చూడు’..

## మైక్ ఆన్‌లో లేదనుకొని రమీజ్ వ్యాఖ్యలు!




సొంత జట్టు ఆటగాడు సరిగా ఆడకపోతే సీనియర్లు విమర్శలు చేయడం సహజం. నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాలని అలా మాట్లాడతారు. కానీ, పాకిస్థాన్ టీమ్‌లో పరిస్థితి భిన్నమైంది. తమకు నచ్చని క్రికెటర్ ఎంత బాగా ఆడినా సరే.. ఏదోఒక సాకు చూపి విమర్శించడం వారికి అలవాటు. తాజాగా అలాంటి సంఘటనే పాక్ క్రికెట్‌లో చోటుచేసుకుంది. ఆ బాధిత క్రికెటర్ బాబర్ అజామ్ కాగా.. అవమానించినది మాజీ క్రికెటర్ రమీజ్ రజా. ఒకప్పుడు రమీజ్ పీసీబీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు బాబర్ పాక్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. అప్పుడు వెనకేసుకొచ్చినప్పటికీ ఇప్పుడు మాత్రం అవమానించడం గమనార్హం. అసలు ఇంతకీ ఏం జరిగిందంటే?

లాహోర్ వేదికగా పాకిస్థాన్ – దక్షిణాఫ్రికా మధ్య తొలి టెస్టు జరుగుతోంది. టాస్ నెగ్గిన పాక్ బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి రోజు ఆట ముగిసేసమయానికి ఐదు వికెట్ల నష్టానికి 313 పరుగులు చేసింది. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (93), కెప్టెన్ షాన్ మసూద్ (76) హాఫ్ సెంచరీలు చేశారు. సీనియర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ (62లి), సల్మాన్ అఘా (52లి) శతక భాగస్వామ్యం నిర్మించారు. మరో సీనియర్ ఆటగాడు బాబర్ అజామ్ (23)కు మంచి ఆరంభం దక్కినా.. దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఈ క్రమంలో ఆసియా దేశాల తరఫున ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో 3వేలకు పైగా పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా ఘనత సాధించాడు.

### అంత కొట్టినా.. ఆసీస్‌దే విజయం

బాబర్ 1 పరుగు వద్ద ఉన్నప్పుడు రివ్యూతో బతికిపోయాడు. దక్షిణాఫ్రికా బౌలర్ ముతుసామి (48.1వ ఓవర్) వేసిన బంతిని ఆడటంలో విఫలమయ్యాడు. బ్యాట్‌ను తాకినట్లు అనిపించి సఫారీ ఆటగాళ్లు అప్పీలు చేయగా.. అంపైర్ ఔట్ ఇచ్చాడు. అయితే, బ్యాట్‌ను తాకలేదని భావించిన బాబర్ రివ్యూ తీసుకున్నాడు. సమీక్షలో నాటౌట్‌గా తేలింది. కానీ, కామెంటేటర్‌గా ఉన్న పాక్ మాజీ క్రికెటర్ రమీజ్ రజా మాత్రం తన నోటిని అదుపులో పెట్టుకోలేకపోయాడు. తన మైక్ ఆఫ్‌లో ఉందని అనుకున్న అతడు బాబర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. “ఇది కచ్చితంగా ఔటే. కానీ అతడు ఇప్పుడు డ్రామా స్టార్ట్ చేస్తాడు. డీఆర్ఎస్ వృథానే” అని మాట్లాడాడు. ఇవన్నీ రికార్డు కావడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయాయి. సొంత జట్టు ఆటగాడి విషయంలో ఇలాగేనా వ్యాఖ్యలు చేసేది? అంటూ రమీజ్ రజాపై విమర్శలు వచ్చాయి.

# పతకాలపై భారత షట్లర్ల గురి



గువాహటి: ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో మిక్స్‌డ్ టీమ్‌లో కాంస్య పతకంతో చరిత్ర సృష్టించిన భారత క్రీడాకారులు వ్యక్తిగత విభాగాలపై దృష్టిసారించారు. సోమవారం ప్రారంభంకానున్న వ్యక్తిగత పోటీల్లో పతకాలపై గురిపెట్టారు. 17 ఏళ్ల క్రితం బాలికల సింగిల్స్‌లో సైనా నెహ్వాల్ స్వర్ణం, బాలురలో గురుసాయి దత్ కాంస్యం సాధించడమే ఈ టోర్నీలో భారత్ అత్యుత్తమ ప్రదర్శన. ఇప్పటి వరకు భారత్ వ్యక్తిగత విభాగంలో నాలుగు రజతాలు సహా 11 పతకాలు గెలుచుకుంది. బాలికల సింగిల్స్‌లో ప్రపంచ జూనియర్ నంబర్‌వన్ తన్వి శర్మ, చైనా ఓపెన్ క్వార్టర్‌ఫైనలిస్ట్ ఉన్నతి హుడా ఈసారి బరిలో ఉండటంతో భారత్ మరో స్వర్ణం సాధించొచ్చన్న అంచనాలు ఉన్నాయి. వెన్నెల కలగొట్ల, రక్షితశ్రీ కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బాలుర సింగిల్స్‌లో రౌనక్ చౌహాన్, జ్ఞాన దత్తు.. బాలుర డబుల్స్‌లో అరిగెల భార్గవ రామ్- గొబ్బూరు విశ్వ తేజ జోడీపై భారీ అంచనాలు ఉన్నాయి.

# అర్ధ శతకాలతో మెరిసిన షోర్నా, షర్మిన్

### దక్షిణాఫ్రికా మహిళల లక్ష్యం 233 పరుగులు



విశాఖపట్నం: ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో బంగ్లా బ్యాటర్లు తొలిసారి కదం తొక్కారు. షోర్నా అక్తర్(51 నాటౌట్), షమీన్ అక్తర్(50)లు అర్ధ శతకాలతో రాణించడంతో ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 232పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్న బంగ్లాదేశ్ ఈసారి అదరగొట్టింది. దక్షిణాఫ్రికా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న టాపార్డర్ శుభారంభం ఇవ్వగా.. మిడిలార్డర్ బ్యాటర్లు రాణించారు. సఫారీల కట్టుదిట్టమైె బౌలింగ్ కారణంగా ఒకదశలో స్వల్ప స్కోర్‌కే పరిమితమయ్యేలా కనిపించినా.. షోర్నా అక్తర్, షమీన్ అక్తర్‌లు అర్ధ శతకాలతో రాణించి జట్టును పోరాడగలిగే స్కోర్ అందించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్‌కు ఓపెనర్లు శుభారంభమిచ్చారు. దక్షిణాఫ్రికా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఫర్గనే హక్ (30), రుబియా హైదర్ (25)లు తొలి వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. పవర్ ప్లే తర్వాత జోరు పెంచాలనుకున్న ఈ ద్వయాన్ని చోలే ట్రయాన్ విడదీసింది. అనంతరం వచ్చిన షమీన్ అక్తర్(50) సమయోచితంగా ఆడుతూ స్కోర్‌బోర్డును నడిపించింది. సఫారీలు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినా.. కెప్టెన్ నిగర్ సుల్తానా(32)లతో కీలకమైన 77పరుగులు జోడించింది. అయితే.. అర్ధ సెంచరీ తర్వాత దూకుడుగా ఆడాలనుకున్న షమీన్ 43వ ఓవర్లో అనూహ్యంగా రనౌటయ్యింది. ప్రధాన బ్యాటర్లు ఔటైన దశలో జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించే బాధ్యత షోర్నా అక్తర్(51 నాటౌట్‌బీ 35బంతుల్లో 3ఫోర్లు 3సిక్సర్లు) రాణించింది. మరినే కాప్ వేసిన 48వ ఓవర్లో మిని హ్యాట్రిక్ ఫోర్లు బాదగా.. చివరి ఓవర్లో రెండు పరుగులతో షోర్నా అర్ధ శతకం పూర్తి చేసుకుంది. ప్రపంచకప్‌లో ఆమెకిదే తొలి అర్ధ సెంచరీ కావడం విశేషం. దక్షిణాఫ్రికా బౌలర్లు మ్లాబాకు రెండు, ట్రయాన్, డి క్లార్క్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా జట్టు 30ఓవర్లు ముగిసేసరికి 5వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది.

# నీరజ్ మరో మెడల్ తెస్తాడు..

## సచిన్ 95 మీటర్లు విసిరేస్తాడు: క్లాస్ బార్టోనిట్జ్

**భారత ఒలింపిక్స్ చరిత్రలో జావెలిన్ త్రోలో రెండు పతకాలు సాధించిన అథ్లెట్‌గా నీరజ్ చోప్రా నిలిచాడు. 2020, 2024 ఒలింపిక్స్‌ల్లో స్వర్ణ, రజత పతకాలను సొంతం చేసుకున్నాడు. కానీ, ఆ తర్వాత అతడి ప్రదర్శన అనుకున్నంత స్థాయిలో లేదు. ఇటీవల ముగిసిన వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కేవలం 84.03 మీటర్లే విసిరాడు. అదే టోర్నీలో సచిన్ యాదవ్ (%ఝుఎష్ట్రఅల్ఘుఝుజ%) మాత్రం అద్భుతమైన ప్రదర్శన చేశాడు. కేవలం 40 సెం.మీల వ్యత్యాసంతో పతకాన్ని కోల్పోయి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ క్రమంలో నీరజ్ మాజీ కోచ్ క్లాస్ బార్టోనిట్జ్ మాత్రం వీరిద్దరిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నీరజ్ నుంచి తప్పకుండా మరో ఒలింపక్ పతకం ఆశించవచ్చని.. సచిన్ యాదవ్ కూడా ఈ రేసులో ఉంటాడని తెలిపాడు.**

జట్టుకు ఎంపిక కాకపోతే బాధే మరి.. వారిద్దరే నాకు




స్ఫూర్తి: అభిమన్యు

“వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సచిన్ యాదవ్ పతకం గెలుస్తాడని అనుకున్నా. ఒకవేళ అలాచేసి ఉంటే నేనేమీ ఆశ్చర్యపోను. అతడు దాదాపు 86 మీటర్ల దూరం విసిరాడు. చాలా ఎత్తుగా ఉండడం సచిన్‌కు బెనిఫిట్‌గా మారనుంది. టెక్నికల్‌గానూ మెరుగైన అథ్లెట్. నీరజ్, సచిన్ మానసికంగా బలమైన వ్యక్తులు. సచిన్ తప్పకుండా 90 మీటర్ల టార్గెట్‌ను చేరుకోగలడని భావిస్తున్నా. 95 మీటర్లు కూడా అసాధ్యమేమీ కాదు. మనం వాస్తవిక పరిస్థితుల గురించి మాట్లాడుకుందాం. 2016లో నీరజ్ 18 ఏళ్ల వయసులో తొలిసారి 86 మీటర్లు విసిరాడు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత 90 మీటర్లకు చేరువగా వచ్చాడు. ఇప్పుడు సచిన్‌కు 24 ఏళ్లు ఉంటాయి. అతడు 95 మీటర్ల దిశగా సాగుతున్నాడు. ఈ మార్గం చాలా కష్టమైందే. జోహెన్నెస్ వెటర్ 97 మీటర్ల దూరాన్ని కూడా ఛేదించాడు. ఈ నంబర్ తప్పకుండా మిగతా అథ్లెట్ల మదిలో కదులుతూనే ఉంటుంది. రాబోయే ఒలింపిక్స్‌లో తప్పకుండా నీరజ్ (%చీవవతీఝ జష్ట్రశీజూతీ%) మూడో పతకాన్ని సాధించగలడని భావిస్తున్నా. గతంలో జాన్ జెలెన్నీ కూడా మూడు పతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. సచిన్ కూడా ఇలాగే కొనసాగితే తప్పకుండా ఒలింపిక్స్‌లో అడుగు పెడతాడు” అని వ్యాఖ్యానించాడు.

## జీవితం విలువ తెలిసొచ్చింది : హరీశ్



'డీజిల్' మూవీ షుటింగ్ ప్రారంభించడానికి ముందు రెండుమూడు రోజులు సముద్ర తీరానికి వెళ్లాం. ఆ వాతావరణాన్ని అలవాటు చేసుకునేందుకు సముద్రంలోకి కూడా వెళ్లొచ్చాం. అప్పుడు 70 ఏళ్ల మత్స్యకారుడు నాకో విషయం చెప్పాడు. కొన్నేళ్ల క్రితం ఓ తుపాను వల్ల అతడి పడవ సముద్రంలో నెల రోజులకు పైగా చిక్కుకుపోయింది. తర్వాత బంగ్లాదేశ్ సరిహద్దు వైపు లాక్కొనిపోయింది. బక్కచిక్కిపోయి పీలగా మారినప్పటికీ ప్రాణాలతోనే బతికి బయటపడ్డాడు. సముద్రంలో ఉన్న 48 రోజులు అతడు తన యూరిన్ తాగి ప్రాణాలు కాపాడు కున్నాడు. సముద్రపు నీళ్లు తాగితే శరీరం డీహైడ్రేట్ అవుతుందని అలా చేశాడు. అతడు చెప్పింది విన్నాక జీవితం విలువ మరింత తెలిసొచ్చింది' అని కథానాయకుడు హరీశ్ తెలిపారు. కోలీవుడ్ కథానాయకుడు హరీశ్ కళ్యాణ్, అతుల్య రవి జంటగా నటించిన చిత్రం 'డీజిల్'. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిన ఈ సినిమా షుటింగ్ 2022లోనే పూర్తయ్యింది. ఎట్టకేలకు మూడేళ్ల తర్వాత దీపావళి పండగ సందర్భంగా ఈనెల 17న విడుదల కాబోతోంది.

## కె.ర్యాంప్‌లో కామ్నా జెత్మలానీ



టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్లుగా గుర్తింపు పొందిన వారు ఇప్పుడు మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నారు. ఇప్పటికే జెనీలియా, భూమిక, అన్షు, లయ, రంభ, మీనా, విజయశాంతి, సంగీత వంటి హీరోయిన్లు రీఎంట్రీ ఇచ్చారు. వీరిలో కొంతమంది మెప్పించారు కూడా. ముంబైకి చెందిన నటి కామ్న జెత్మలానీ 'కె.ర్యాంప్' సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటించారు. 2005లో తెలుగులో వచ్చిన 'ప్రేమికులు' సినిమా ద్వారా ఆమె సినీరంగ ప్రవేశం చేశారు. తన మూడో చిత్రమైన 'రణం'తో బాగా పాపులర్ అయ్యారు. ఆ తర్వాత కింగ్, సైనికుడు వంటి సినిమాల్లో కనిపించినా పెద్దగా ప్రభావం చూపించలేదు. 2013లో చివరిగా 'శ్రీ జగద్గురు ఆది శంకర' మూవీలోనూ నటించారు. సుమారు 12 ఏళ్ల తర్వాత 'కె.ర్యాంప్' ద్వారా మళ్లీ తెలుగు వెండితెరపైకి కామ్నా జెత్మలానీ కనిపించనున్నారు.

## 15 ఏళ్ల ప్రేమ..
### పెళ్లి ఆలస్యంపై అసలు కారణం చెప్పిన కీర్తి సురేశ్

సినీ హీరోయిన్ కీర్తి సురేశ్ తన ప్రేమ, పెళ్లి గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తొలిసారిగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తాను ప్రేమించిన ఆంథోనీ తటిల్‌తో గతేడాది ఆమె వివాహం జరిగిన సంగతి తెలిసిందే. అయితే, కాలేజీ రోజుల్లో మొదలైన తమ ప్రేమ పెళ్లి వరకు చేరడానికి ఏకంగా 15 సంవత్సరాలు ఎందుకు పట్టిందో ఆమె తాజాగా వివరించారు. ప్రముఖ నటుడు జగపతిబాబు నిర్వహిస్తున్న ఓ టాక్ షోలో కీర్తి తన ప్రేమ ప్రయాణం వెనుక ఉన్న కథను బయటపెట్టారు.

తామిద్దరం 2010లోనే, కాలేజీ చదువుతున్న రోజుల్లోనే ప్రేమలో పడ్డామని కీర్తి సురేశ్ తెలిపారు. "అయితే, ముందు నా చదువు పూర్తి కావాలని భావించాను. అప్పటికి కెరీర్‌పై కూడా స్పష్టమైన ఆలోచన లేదు. జీవితంలో ఇద్దరం బాగా స్థిరపడిన తర్వాతే ఒక్కటవ్వాలని గట్టిగా నిర్ణయించుకున్నాం. అందుకే పెళ్లి విషయంలో కావాలనే సమయం తీసుకున్నాం" అని ఆమె వివరించారు. ఈ నిర్ణయం ప్రకారమే ఇద్దరూ తమ తమ కెరీర్‌లపై దృష్టి సారించినట్లు చెప్పారు.

గత ఆరేళ్లుగా తాను సినిమాలతో ఎంతో బిజీగా ఉన్నానని, అదే సమయంలో ఆంథోనీ ఖతార్‌లో ఆయిల్ పరిశ్రమకు సంబంధించిన వ్యాపారాలు చూసుకునేవారని కీర్తి గుర్తుచేసుకున్నారు. ఇద్దరూ కెరీర్‌లో నిలదొక్కుకున్న తర్వాత పెళ్లి గురించి ఇంట్లో చెప్పాలనుకున్నట్లు తెలిపారు. "అయితే, మతాల విషయంలో ఇంట్లో ఏమైనా అభ్యంతరాలు వస్తాయేమోనని మొదట కొంచెం భయపడ్డాను. కానీ, నాలుగేళ్ల క్రితం ధైర్యం చేసి మా నాన్న దగ్గరికి వెళ్లి ఆంథోనీ గురించి చెప్పాను. నేను ఊహించినట్లుగా ఆయన నుంచి ఎలాంటి వ్యతిరేకత రాలేదు. చాలా సింపుల్‌గా మా పెళ్లికి ఒప్పుకున్నారు" అని కీర్తి సురేశ్ ఆనందంగా చెప్పారు.

ఇలా పదిహేనేళ్ల పాటు రహస్యంగా సాగిన తమ ప్రేమకథకు, గతేడాది హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల ప్రకారం వివాహం చేసుకుని శుభం కార్డు వేశారు. ఆంథోనీకి కొచ్చి, చెన్నైలలో పలు వ్యాపారాలు ఉన్నాయి.






## ఆనంద్ దేవరకొండ 'తక్షకుడు'

ఆనంద్ దేవరకొండ ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'తక్షకుడు'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ సినిమా విడుదల కానుంది. వినోద్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్తులు..' అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

## మనీశ్ మల్హోత్రా దీపావళి పార్టీలో
# బాలీవుడ్ తారల సందడి..

- ప్రత్యేక ఆకర్షణగా అంబానీ ఫ్యామిలీ!
- ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా ఇంట్లో దీపావళి వేడుకలు
- గ్రాండ్‌గా జరిగిన పార్టీకి హాజరైన బాలీవుడ్ ప్రముఖులు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నీతా అంబానీ, రాధిక మర్చంట్
- సాంప్రదాయ దుస్తుల్లో తారల సందడి, హంగామా
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పార్టీ ఫొటోలు, వీడియోలు



దేశవ్యాప్తంగా దీపావళి సంబరాలకు సమయం ఆసన్నమవుతున్న వేళ, బాలీవుడ్‌లో పండగ సందడి వారం ముందే మొదలైంది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తన నివాసంలో సినీ ప్రముఖుల కోసం గ్రాండ్‌గా దీపావళి పార్టీని నిర్వహించారు. ఈ వేడుకకు బాలీవుడ్ తారాలోకమంతా కదిలి రావడంతో ఆయన ఇల్లు తారలతో కళకళలాడింది. ఈ పార్టీకి కరీనా కపూర్, కాజోల్, కృతి సనన్, సీనియర్ నటీమణులు రేఖ, హేమమాలిని వంటి స్టార్లతో పాటు నేటితరం తారలు అనన్య పాండే, సారా అలీ ఖాన్, జాన్వీ కపూర్ సోదరి ఖుషీ కపూర్, షారుఖ్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ వంటి వారు హాజరై సందడి చేశారు. వీరితో పాటు కరణ్ జోహార్, ప్రీతి జింటా, జెనీలియా, మలైకా అరోరా, సోనాక్షి సిన్హా, అదితి రావు హైదరి వంటి ఎందరో ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. తారలంతా సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయి, పార్టీకి కొత్త శోభను తీసుకొచ్చారు.

**పార్టీలో అంబానీ కుటుంబం.. ప్రత్యేక ఆకర్షణగా నీతా అంబానీ!**

అయితే, ఈ పార్టీలో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముకేశ్ అంబానీ అర్ధాంగి నీతా అంబానీ, కోడలు రాధిక మర్చంట్ ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రత్యేక వస్త్రధారణలో వారు అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం ఈ దీపావళి పార్టీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పండుగకు ముందే బీటౌన్‌లో మొదలైన ఈ వేడుకలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

## వారిది ఒక్కొక్కరిది
# ఒక్కో స్టయిల్..

**బాలీవుడ్ స్టార్ హీరోలతో అనుభవం పంచుకున్న ప్రియమణి**
**షారుఖ్, అజయ్, మనోజ్.. ముగ్గురి పనితీరు విలక్షణం**
**వారి జోనర్లలో వారు సూపర్‌స్టార్లు అని ప్రశంస**
**కెరీర్ ఆరంభంలోనే వారితో పనిచేయడం నా అదృష్టం**
**అవకాశం వస్తే మళ్లీ వారితో కలిసి పనిచేస్తా**
**త్వరలో 'ది ఫ్యామిలీ మ్యాన్ 3'తో రానున్న నటి**



ప్రముఖ నటి ప్రియమణి... బాలీవుడ్ అగ్రనటులు షారుఖ్ ఖాన్, అజయ్ దేవగణ్, మనోజ్ బాజ్‌పేయిలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ ముగ్గురూ వారి వారి జోనర్లలో సూపర్‌స్టార్లని, అయితే ఒక్కొక్కరి పనితీరు పూర్తి భిన్నంగా, ఎంతో విలక్షణంగా ఉంటుందని ఆమె అన్నారు. ఇటీవల ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను పంచుకున్నారు. స్టార్ హీరోలతో పనిచేసిన అనుభవం గురించి అడిగిన ప్రశ్నకు ప్రియమణి స్పందిస్తూ, "వారికి వారే సూపర్‌స్టార్లు. ఒక్కొక్కరి వర్కింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. నా కెరీర్ ప్రారంభంలోనే అంతటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మళ్లీ అవకాశం వస్తే తప్పకుండా వారందరితో కలిసి పనిచేయాలని ఉంది," అని తన మనసులోని మాటను బయటపెట్టారు. వారు ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో కష్టపడ్డారని, వారి విజయాలకు వారు పూర్తిగా అర్హులని ప్రియమణి కొనియాడారు. వారికి ఎల్లప్పుడూ మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. పియమణి ఇటీవలే అట్లీ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'జవాన్'లో షారుఖ్ ఖాన్‌తో కలిసి లక్ష్మి అనే కీలక పాత్రలో నటించారు. అలాగే, భారత ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన 'మైదాన్' చిత్రంలో అజయ్ దేవగణ్‌కు జోడీగా కనిపించారు. ఇక మనోజ్ బాజ్‌పేయితో కలిసి ఆమె నటించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ ఎంతటి ఆదరణ పొందిందో తెలిసిందే. ఇందులో ఆమె పోషించిన సుచిత్ర తివారీ పాత్రకు మంచి పేరు వచ్చింది. త్వరలో రాబోతున్న 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' సీజన్‌లో కూడా ప్రియమణి తన పాత్రలో మళ్లీ కనిపించనున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339